RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:58 | ఎడిటర్. బి. వెంకన్న | సోమవారం,జూన్16,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## ఎన్నికలకు సిద్ధం కావాలి

- 15 రోజులే గడువు ...
- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు ఉదయం కీలక ప్రకటన చేశారు. ఈ నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుపుతామని మంత్రి తెలిపారు. ఈ విషయంపై రేపు క్యాబినెట్ భేటీలో చర్చిస్తామని వివరించారు. క్యాబినెట్ సమావేశం ముగిశాక ఎన్నికల తేదీలకు సంబంధించి వివరాలు వెల్లడిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కేవలం 15 రోజులు మాత్రమే గడువు ఉందని, పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన

: ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక** : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న ఫైజాన్

మిగతా 2వ పేజిలో..

## విద్యుత్ తీగలు తెగిపడి ఇద్దరు మృతి

- ఎల్బీనగర్‌లో తెల్లవారు జామున విషాదం
- చింతల్‌కుంట వద్ద తెగిపడిన హైటెన్షన్ విద్యుత్ తీగలు
- మృతులు యాచకులని పోలీసుల అనుమానం



మిగతా 2వ పేజిలో..

## గోదావరిలో విషాదం

- హైదరాబాద్ నుంచి బాసర సరస్వతీ మాత దర్శనానికి వెళ్లిన కుటుంబం
- నదిలో స్నానానికి దిగి ఐదుగురు గల్లంతు
- నలుగురి మృతదేహాలు వెలికి తీత.. మరొకరి కోసం గాలింపు



**నిజామాబాద్ తెలంగాణ పత్రిక**
బాసర సరస్వతీ మాత దర్శనానికి వెళ్లిన భక్తులు ప్రమాదవశాత్తూ గోదావరి నదిలో మునిగిపోయారు. స్నానం కోసం నదిలో దిగిన ఐదుగురు గల్లంతయ్యారు. నలుగురి మృతదేహాలను వెలికి తీసిన సహాయక సిబ్బంది.. మరొకరి కోసం నదిలో గాలిస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రం వద్ద

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా సరిత

**హైదరాబాద్, తెలంగాణ పత్రిక సంస్థాన్ నారాయణపురం:** రాష్ట్రంలోని టీజీఎస్‌ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సీత్యతండాకు చెందిన సరిత శనివారం విధుల్లోకి చేరారు. తొలి రోజు హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్ నడిపారు. ఇన్నిరోజులు దేశ రాజధాని దిల్లీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తించారు. అయితే, తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండటంతో

మిగతా 2వ పేజిలో..

## నేటి నుంచి 19 వరకు వర్షాలు



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక**
తెలంగాణలో ఈ నెల 19 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. దక్షిణ బంగ్లాదేశ్‌ను ఆనుకొని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంపైనున్న ఆవర్తనం ప్రస్తుతం పరిసర ప్రాంతాలు, సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. ఉత్తరకోస్తాంధ్ర, పశ్చిమ బంగాళాఖాతంపై సముద్రమట్టానికి 5.8 కిలోమీట్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని.. ఈ ఆవర్తనం ఉత్తర బంగాళాఖాతంపై ఏర్పడిన ఆవర్తనంలో కలిసిపోయిందని పేర్కొంది.తూర్పు మధ్యప్రదేశ్ నుంచి బంగ్లాదేశ్ వరకు ఛత్తీస్‌గఢ్, జార్కండ్, గంగానది మీదుగా ఓ ద్రోణి.. సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. మరాఠ్వాడ, పరిసర ప్రాంతాల మీదుగానున్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆదివారం సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని

మిగతా 2వ పేజిలో..

## కేదార్‌నాథ్ నుంచి గుప్తకాశీకి వెళ్తుండగా కూలిన హెలికాప్టర్

- మృతుల్లో 23 నెలల చిన్నారి
- గౌరీకుండ్ వద్ద దట్టమైన అడవిలో ప్రమాదం
- ప్రతికూల వాతావరణమే కారణమని ప్రాథమిక అంచనా
- కొనసాగుతున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు
- కేదార్ ఆలయం తెరిచాక ఇది ఐదో విమానయాన ఘటన

**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక**
ఉత్తరాఖండ్‌లో ఆదివారం ఉదయం హెలికాప్టర్ కూలిన ఘటనలో అందులో ఉన్న ఏడుగురూ మృతి చెందినట్టు అధికారులు ధ్రువీకరించారు. కేదార్‌నాథ్ ధామ్ నుంచి గుప్తకాశీకి బయలుదేరిన హెలికాప్టర్ రుద్రప్రయాగ్ జిల్లాలోని గౌరీకుండ్ ప్రాంతంలో కూలిపోయింది. ఈ దుర్ఘటనలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న పైలట్‌తో సహా ఆరుగురు యాత్రికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులలో 23 నెలల చిన్నారి కూడా ఉండటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉదయం సుమారు 5:20 గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. కేవలం 10 నిమిషాల ప్రయాణ దూరంలో ఉండగా గౌరీకుండ్, సోన్‌ప్రయాగ్ మధ్య గౌరీమాయ్ ఖార్క్ సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో

మిగతా 2వ పేజిలో..



## ఉత్తమ్ కుమార్‌కు హరీశ్ రావు లేఖ

**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక** తెలంగాణ రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. గోదావరి -బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రాథమిక నివేదికకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం

మిగతా 2వ పేజిలో..

# గోదావరిలో విషాదం

మొదటిపేజీ తరువాయి.. ఆదివారం ఉదయం ఈ విషాదం చోటుచేసుకుంది. నదిలో స్నానానికి దిగిన భక్తులు గల్లంతవడం చూసి అక్కడున్న వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన నది వద్దకు చేరుకున్న పోలీసులు.. గజ ఈతగాళ్లతో రెస్క్యూ చేపట్టారు. స్థానిక అధికారులు కూడా అక్కడికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లు నలుగురి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. గల్లంతైన మరొకరి కోసం ఇంకా గాలిస్తున్నారు. కాగా, మృతులంతా హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ వాసులని, అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని అధికారులు తెలిపారు.

## విద్యుత్ తీగలు తెగిపడి ఇద్దరు మృతి

**నిజామాబాద్ తెలంగాణ పత్రిక**

హైదరాబాద్‌లో ఈ తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్‌కుంట ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులపై అకస్మాత్తుగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు తెగిపడటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. చింతల్‌కుంటలోని ప్రధాన రహదారి పక్కనున్న ఫుట్‌పాత్‌పై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు నిద్రిస్తున్నారు. ఆదివారం వేకువజామున సమీపంలోని విద్యుత్ స్తంభం నుంచి హైటెన్షన్ విద్యుత్ తీగలు భారీ శబ్దంతో వారిపై తెగిపడ్డాయి. క్షణాల్లో మంటలు చెలరేగి వారు నిద్రలోనే సజీవ దహనమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఎల్బీనగర్ పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి, సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పరిశీలించిన పోలీసులు వారు యాచకులై ఉండొచ్చని భావిస్తున్నారు. వారి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ తీగలు తెగిపడటానికి గల కారణాలపై కూడా అధికారులు ఆరా తీస్తున్నారు.

# ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన

మొదటిపేజీ తరువాయి.. ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకొంది.
రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ఫ్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

## తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా సరిత

మొదటిపేజీ తరువాయి.. వారిని చూసుకోవడానికి రాష్ట్రంలో బస్ డ్రైవర్‌గా అవకాశం ఇవ్వాలని గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని, సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. వారు స్పందించి ఆర్టీసీ డ్రైవర్‌గా ఆమెకు అవకాశం కల్పించారు.

## మాజీ ఎంపీపీ కిడ్నాప్.. టోల్‌గేట్ వద్ద తప్పించుకుని..

**తూప్రాన్:** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం 44వ జాతీయ రహదారి టోల్‌గేట్ వద్ద ఆదివారం ఉదయం కిడ్నాప్ కలకలం చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా మామడకు చెందిన మాజీ ఎంపీపీ, భారాస నేత హరీశ్‌ను కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. అతడి ఇన్నోవా వాహనంలోనే అపహరించి హైదరాబాద్ వైపు తీసుకెళ్లారు.
ఈక్రమంలో మెదక్ జిల్లా తూప్రాన్ టోల్‌గేట్ వద్ద వాహనం వేగం తగ్గడంతో కిడ్నాపర్ల నుంచి హరీశ్ తప్పించుకుని తూప్రాన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆయన్ను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. హరీశ్ చాకచక్యంగా తప్పించుకుని పోలీస్ స్టేషన్‌కు చేరడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై నిర్మల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## చార్‌ధామ్ యాత్ర.. ఆర్యన్ ఏవియేషన్ కార్యకలాపాలపై తాత్కాలిక నిషేధం

**తూప్రాన్ :** ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చార్‌ధామ్ యాత్ర కొనసాగుతున్న వేళ ఆర్యన్ ఏవియేషన్ కార్యకలాపాలపై తాత్కాలిక నిషేధం విధించింది.

ఆదివారం ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్‌కు బయలుదేరింది. అదే సమయంలో ప్రమాదం జరిగింది. గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. ప్రమాద సమయంలో అందులో చిన్నారి సహా ఏడుగురు ప్రయాణికులున్నారు. అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. చార్ ధామ్ కొనసాగుతుండడంతో అప్రమత్తమైన ప్రభుత్వం ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

అంతకుముందు.. యాత్రకు వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా జూన్ 15, 16 తేదీల్లో ఈ ప్రాంతంలో చార్టర్, షటిల్ హెలికాప్టర్ కార్యకలాపాలను నిషేధించింది. తాజాగా ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో మరోసారి అప్రమత్తమైంది. అయితే.. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోంది. కేదార్‌నాథ్ లోయలో సమీపంలో హెలికాప్టర్ కార్యకలాపాలను, %ఖజూణూ% కమాండ్-అండ్-కంట్రోల్ రూమ్ పనితీరును సమీక్షించడానికి నైపుణ్యం కలిగిన అధికారులను వెంటనే నియమించాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ %ణ+జూ%ని ఆదేశించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# కేదార్‌నాథ్ నుంచి గుప్తకాశీకి వెళ్తుండగా కూలిన హెలికాప్టర్

మొదటిపేజీ తరువాయి.. హెలికాప్టర్ కుప్పకూలింది. ప్రతికూల వాతావరణం, సరిగా దారి కనపడకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణాలని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.
ఉత్తరాఖండ్ పౌర విమానయాన అభివృద్ధి సంస్థ (యుకాడా) విడుదల చేసిన ప్రకటన ప్రకారం మరణించిన యాత్రికులలో ఐదుగురు పెద్దలు, ఒక చిన్నారి ఉన్నారు. వీరు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు చెందినవారని తెలిసింది. పైలట్ కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.
ప్రమాద విషయం తెలిసిన వెంటనే జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) బృందాలు సహాయక చర్యల కోసం ఘటనా స్థలానికి బయలుదేరాయి. ప్రమాదం జరిగిన గౌరీ మాయ్ ఖార్క్ ఎగువన ఉన్న అటవీ ప్రాంతం చాలా దట్టంగా ఉండటం, అక్కడికి చేరుకోవడానికి సరైన మార్గం లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కష్టతరమైన భూభాగంలో ప్రయాణిస్తూ ప్రమాద స్థలానికి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి.
ఈ దుర్ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "రుద్రప్రయాగ్ జిల్లాలో హెలికాప్టర్ కూలిన వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం, ఇతర సహాయక బృందాలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయి" అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు.
మే 2న కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు తెరిచినప్పటి నుండి ఇది ఐదో విమానయాన సంబంధిత సంఘటన కావడం గమనార్హం. జూన్ 7న కూడా ఒక హెలికాప్టర్ టేకాఫ్ సమయంలో సాంకేతిక లోపంతో రుద్రప్రయాగ్-గౌరీకుండ్ రహదారిపై అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఆ సమయంలో హెలికాప్టర్ తోక భాగం పార్క్ చేసి ఉన్న కారును ఢీకొనగా, సమీపంలోని భవనాలకు అత్యంత దగ్గరగా వచ్చింది. అదృష్టవశాత్తూ ఆ ఘటనలో ఐదుగురు యాత్రికులు సురక్షితంగా బయటపడగా, పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

# నేటి నుంచి 19 వరకు వర్షాలు

మొదటిపేజీ తరువాయి.. చెప్పింది. మంగళశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని వివరించింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌తో పాటు నల్గొండ, సిద్దిపేట, భువనగిరిలో వర్షాలు కొనసాగుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురిశాయి. అత్యధికంగా ములుగు జిల్లా వెంకటాపూర్ 7 సెంటీమీటర్లు, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో 6.8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు గాని, బోర్డులకు గాని సమాచారం అందించకుండానే ఏకపక్షంగా విభజన చట్టాన్ని ఉల్లంఘించి ప్రాజెక్టును నిర్మించడానికి ముందుకు సాగుతున్నదని.. త్వరలోనే ప్రాజెక్టుకు టెండర్లు పిలువనున్నట్లు తెలుస్తున్నదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టం 2014 ను ఉల్లంఘిస్తున్న కారణంగా ఈ అంశాన్ని చర్చించడానికి తక్షణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయమని కేంద్ర జల్ శక్తి మంత్రిని కోరాలని విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాబట్టి బేషజాలకు పోకుండా, రాజకీయాలకు తావు లేకుండా వీలైనంత త్వరలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, లేదా ప్రత్యేక శాసన సభా సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఈ అంశంపై ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పైన పేర్కొన్న అంశాలపై మీరు శ్రద్ధ పెట్టి తగిన చర్యలు చేపడతారని ఆశిస్తున్నానని చెప్పారు. రాజకీయాలకు తావు లేకుండా ఈ కృషిలో బీఆర్ఎస్ మీకు తోడుగా నిలబడుతుందని స్పష్టం చేశారు.

# ఉత్తమ్ కుమార్‌కు హరీశ్ రావు లేఖ

మొదటిపేజీ తరువాయి.. తెలపడాన్ని వ్యతిరేకించినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 ప్రకారం ఏదైనా కొత్త ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు గోదావరి / కృష్ణా బోర్డుల అనుమతి, ఆ తర్వాత అపెక్స్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు గాని, బోర్డులకు గాని సమాచారం అందించకుండానే ఏకపక్షంగా విభజన చట్టాన్ని ఉల్లంఘించి ప్రాజెక్టును నిర్మించడానికి ముందుకు సాగుతున్నదని.. త్వరలోనే ప్రాజెక్టుకు టెండర్లు పిలువనున్నట్లు తెలుస్తున్నదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టం 2014 ను ఉల్లంఘిస్తున్న కారణంగా ఈ అంశాన్ని చర్చించడానికి తక్షణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయమని కేంద్ర జల్ శక్తి మంత్రిని కోరాలని విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాబట్టి బేషజాలకు పోకుండా, రాజకీయాలకు తావు లేకుండా వీలైనంత త్వరలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, లేదా ప్రత్యేక శాసన సభా సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఈ అంశంపై ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పైన పేర్కొన్న అంశాలపై మీరు శ్రద్ధ పెట్టి తగిన చర్యలు చేపడతారని ఆశిస్తున్నానని చెప్పారు. రాజకీయాలకు తావు లేకుండా ఈ కృషిలో బీఆర్ఎస్ మీకు తోడుగా నిలబడుతుందని స్పష్టం చేశారు.

## నదిలో కూలిన వంతెన.. అనేక మంది గల్లంతు

పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది.
పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు.
ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి

**: పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు**

అమరావతి: కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఉండవల్లిలోని నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ ముగిసింది. రాష్ట్రంలోని వివిధ అంశాలపై సీఎం, కేంద్రమంత్రి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గింపుపై ఇరువురు నేతలు చర్చించారు. పొగాకు ధరలు తగ్గినందున రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడించారు. బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఏడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు సీఎం వివరించారు.
పొగాకు కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు ఖర్చు చేస్తోందని, టొబాకో బోర్డు రూ.150 కోట్లు భరించేలా చూడాలన్నారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్‌ను టొబాకో బోర్డు నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎంతో భేటీ అనంతరం పీయూష్ గోయల్ గుంటూరు వెళ్లారు. గుంటూరు పొగాకుబోర్డ్ కార్యాలయంలో అధికారులు, ఎన్ఐసీడీసీతో సమావేశం నిర్వహించనున్నారు. పొగాకు కొనుగోళ్లు, రైతుల సమస్యలపై చర్చించనున్నారు.

# బనకచర్లపై మౌనం ఎందుకు?: హరీశ్‌రావు

**హైదరాబాద్:** ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోకుండా కాంగ్రెస్, భాజపాలు మౌనం దాల్చడం వెనుక కారణం ఏంటని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర జల సంఘం భాగస్వామ్య రాష్ట్రాలకు పంపిందని, ఈ నెలాఖరున ఏపీ టెండర్లు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నా నిలువరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని భారాస ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో బనకచర్ల ప్రాజెక్టుతోపాటు పలు అంశాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా జలాలను తరలించినట్లుగానే బనకచర్లతో గోదావరి జలాల విషయంలో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.
"కేటీఆర్‌పై కేసులు పెట్టడం, ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురిచేయడం, నిత్యం ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేయడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. నాడు బాబ్లీ విషయంలో రెండు టీఎంసీల కోసం మహారాష్ట్రతో చంద్రబాబు పోరాటం చేశారు. గోదావరి బోర్డు, ఎపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఏపీ నిర్మిస్తున్న 200 టీఎంసీల అక్రమ ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డి ఎందుకు పోరాటం చేయడం లేదు? పాత దోస్తానాలు, బంధాలు, గురు దక్షిణ కోసం మౌనంగా ఉంటున్నారా? నాడు కాళేశ్వరంతోపాటు పలు ప్రాజెక్టులను అడ్డుకోవాలంటూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసింది. ఇప్పుడు బనకచర్లపై కేంద్రానికి తెలంగాణ సీఎం ఎందుకు లేఖ రాయడం లేదు?
8 మంది భాజపా ఎంపీలు ఉండీ ఎందుకు స్పందించడం లేదు?
నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌వి ఉత్తుత్తి మాటలే తప్ప చేతలు లేవు. నేను గతంలో ఆరోపణలు చేస్తే పాత తేదీతో లేఖ రాసి విడుదల చేశారు. ఇప్పుడు కూడా నేను ప్రజంటేషన్ ఇవ్వడంతో ముందు రోజు తేదీ వేసి లేఖ రాశారు. గత నెల 23న ఏపీ.. సీడబ్ల్యూసీకి లేఖ రాసింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మాత్రం తమకు ప్రాజెక్టు వివరాలేవీ రాలేదని కిందటి నెల 28న లేఖ రాశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. శాసనసభను సమావేశపరచాలి. తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. లేదంటే భారాసనే ప్రజాపోరాటానికి దిగుతుంది. న్యాయపోరాటం చేస్తుంది. కాళేశ్వరం రుణాలకు పరిమితి విధించి కోత వేసిన కేంద్రం ఏపీలోని పోలవరానికి నిధులు భరిస్తూనే.. రుణ పరిమితిని ఎత్తివేస్తామని చెప్పింది.
తెలంగాణకు ఒక న్యాయం... ఏపీకి ఒక న్యాయమా? రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు సహా ఎనిమిది మంది భాజపా ఎంపీలు ఉండీ ఎందుకు స్పందించడం లేదు? 200 టీఎంసీల గోదావరి జలాలను బనకచర్లకు తీసుకువెళ్తే ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం ఎగువ రాష్ట్రాలకు వాటా రావాలి. పోలవరం నుంచి మళ్లింపునకు సంబంధించిన వాటా కూడా కలిపితే తెలంగాణకు 157.5 టీఎంసీలు రావాలి కదా... ఎందుకు రాష్ట్రం ప్రశ్నించడం లేదు? కృష్ణా జలాల వినియోగం, పరిరక్షణలోనూ ప్రభుత్వం విఫలమైంది. శ్రీశైలం కుడి ప్రధాన కాలువ లైనింగ్‌ను అడ్డుకోలేక పోతోంది" అని హరీశ్‌రావు విమర్శించారు.

## కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రతిస్పందిస్తాం

**: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక**

వాషింగ్టన్: ఇరాన్‌పై, ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అయినా లెక్కచేయకుండా అమెరికాపై దాడికి తెగబడితే ..తమ సాయుధ దళాలు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని స్థాయిలో.. టెహ్రాన్‌పై విరుచుకుపడతాయని హెచ్చరించారు. ఇరాన్ ఏ రూపంలో దాడి చేసినా తాము పూర్తి శక్తితో వాటిని తిప్పి కొడతామన్నారు. టెహ్రాన్-టెల్ అవీవ్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడం తనకు చాలా ఈజీ అని ట్రంప్ పేర్కొన్నారు. తాను తలుచుకుంటే ఈ సంఘర్షణను వెంటనే ముగించగలనని తెలిపారు.
ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ పూర్తిగా నాశనం అవ్వకముందే తమతో అణు ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ ఇప్పటికే టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ మారణ హోమం ఇలాగే కొనసాగితే ఇరాన్‌లో ఏమీ మిగలదన్నారు. ఒకప్పుడు ఇరానియన్ సామ్రాజ్యంగా పేరొందిన దేశాన్ని కాపాడుకోవాలంటే అక్కడి పాలకులు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అగ్రరాజ్యంతో చర్చలు అర్థరహితమని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టంచేశారు. ఒకవైపు తమపై దాడులకు మద్దతునిస్తూ.. మరోవైపు అణు ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరికాదని అన్నారు. తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే ఆయా దేశాలకు చెందిన స్థావరాలపై దాడులు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు.

కొద్ది రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య అణుఒప్పందం కోసం ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 భేటీలు జరిగినప్పటికీ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఒమన్‌లో ఆదివారం జరగాల్సిన ఆరో విడత చర్చలను రద్దు చేసుకున్నారు.

## జనసైనికులకు భరోసా కల్పించడమే ధ్యేయం

**- జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్**

**- క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ**



**అడవిదేవులపల్లి/ జూన్ 15/ తెలంగాణ పత్రిక:**

జన సైనికులకు,వీర మహిళలకు భరోసా కల్పించడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో అడవి దేవులపల్లి మండల కేంద్రంలో ఆయన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ భారతదేశంలోనే ఎటువంటి రాజకీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఇప్పటి వరకు తల పెట్టలేదన్నారు.కార్యకర్తకు,కార్యకర్త కుటుంబానికి అండగా ఉండటం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే హాస్పిటల్ నిమిత్తం 50 వేల రూపాయలు మరణం చెందితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందే విధంగా ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్,కనకయ్య,జానీ పాషా,భార్గవ్,అనీల్,వెంకటేశ్వర్లు,సుకరి ముసలి,శీలం సైదయ్య,బండి కొండల్,బండి నర్సయ్య,చింతల సాంబ,బండి శ్రీను,చిన్ని,మోగిలి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డాస్క్

**హుజురాబాద్ జూన్ 15 (తెలంగాణ పత్రిక)**



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆదేశానుమేరకు డాన్ టూ డాస్క్ ప్రోగ్రాం లో భాగంగా వాసవి వనిత క్లబ్ జమ్మికుంట వారు దాతల సహకారంతో గరుక స్తంభం రైతుకు సన్మానము. పెస్టీసైడ్ పంపిణీ.మోచే వారికి సన్మానము గొడుగు మరియు నిత్యావసర సరుకులు పంపిణీ.స్కూల్ పిల్లలకి నోట్ బుక్స్ ,పెన్స్,పెనిసిల్ పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వి ఎన్ ఎల్ కెసిజిఎఫ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గెల్ల కృష్ణవేణి,వీఎన్ 2 కెసిజిఎఫ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అల్లెంకి లచ్చయ్య ,ఆర్సి అయిత రమాదేవి,వి ఎన్ కెసిజిఎఫ్ నూక కృష్ణ రీజియన్ సెక్రటరీ జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్,జిల్లా బాధ్యులు గంప సురేందర్, చార్టెడ్ ప్రెసిడెంట్ గర్రెపల్లి అరుణాదేవి, మాజీ అధ్యక్షులు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామిశెట్టి అఖిలాండం,సెక్రటరీ నూక సంధ్యారాణి,ట్రెజరరీ దోమకుంట్ల జ్యోతి పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**తల్లాడ,(తెలంగాణ పత్రిక) జూన్ -15**



తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.అనంతరం కాపా సుధాకర్ డిప్యూటీ సీఎం వర్యులు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన పాత్రను పోషిస్తూ పాలనలో నూతన ఒరవడులతో ముందుకు సాగుతున్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆలోచనలతో ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్న మహెూన్నమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క అని చెప్పడం జరిగింది. భవిష్యత్తులో మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ లో మరెన్నో పదవులు పొందుతూ ముందుకు కొనసాగాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీకి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి వారు చేసిన సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారు అందరూ పాల్గొనడం జరిగింది

## గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి.

**తల్లాడ,( తెలంగాణ పత్రిక)జూన్-15**





తల్లాడ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు తండ్రి కృష్ణ మృతి (63)రోడ్డు ప్రమాదంలో తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన తన ద్విచక్ర వాహనంపై వ్యాపార నిమిత్తం వెళుతుండగా ఎన్టీఆర్ నగర్ సమీపంలోని డాంబర్ మిల్లు దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందారు.విషయం తెలుసుకున్న తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## ఘనంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్**

**మొహమ్మద్ ముబీన్ కి కేక్ తినిపిస్తున్న**

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 15 :-**

ఉట్నూర్ మండలంలోని ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య ఆదిలాబాద్ జిల్లా ఆర్టీఏ మెంబెర్ దుట రాజేశ్వర్ టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్ మాజీ సర్పంచ్ భీమన్న కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపారు.

## భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిఆర్ఓ సురేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రి)**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ కుటుంబ సభ్యుల తో కలసి ఎల్లమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఆదివారం కావడంతో భక్తుల సందడి నెలకొన్నది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగళ్ల చందు, ఆదిమూలం వీర స్వామి, దికొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముహూర్తం ఖరారైనట్లేనా?

**కానీ బీసీ బిల్లుల ఊసే లేదు! ఉలుకు పలుకు లేదు!బిల్లుల చర్చనే లేదు!!అసలు కేంద్ర ఆమోధంకై వెల్లాయా? లేదా? వెలితే ఆలస్య మెందుకు?.**

**వేములవాడ, జూన్,15, తెలంగాణ పత్రిక.**



పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా. వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు సంఘ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఉభయ సభల్లో మార్చి 17 న ఏక గ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ గారి ఆమోదంకై వేరు వేరుగా పంపిన రెండు బీసీ రిజర్వేషన్ బిల్లులు సుమారు మూడు నెలల నుండి గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి వెళ్ళాయా?లేదా ? వెలితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఎందుకు తెలుపడం లేదన్న విషయం తెలియక బీసీ వర్గాలు అనేక అనుమానాలు పడుచున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.ఒకవేళ గవర్నర్ గారి ఆమోదంతో బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపినట్లయితే,జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు జరుగు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వరకు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పెండింగ్లో ఉండాల్సిందేనా,బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ప్రత్యామ్నాయ మార్గం చూడాలని ప్రభుత్వాలను నరేందర్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ,కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బీసీ బిల్లులు కేంద్రం ఆమోదం పొందకుండానే చట్టబద్ధంగా,శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అని , ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్లో ఈ నెల ఆఖరున లేదా జూలై నెలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించుటపై చర్చించి నిర్ణయానికి వచ్చినట్లు,తదుపరి కేబినెట్లో తుది నిర్ణయం తీసుకోని ప్రకటన జారీ చేయనున్నట్లుగా ప్రచారం జరుగుచుండేనని నరేందర్ అన్నారు.ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, నిర్వహించాలని, 1995 లో బీసీ రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ,చట్టబద్ధంగా శాస్త్రీయంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయకుండానే, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని కొన్ని వర్గాలవారు కోర్టును ఆశ్రయించగా,కోర్టు ' స్టే ' విధించడంతో గెలుపొందిన సర్పంచ్ లకు ఆరు మాసాల వరకు అధికారం ఇవ్వకుండా,పాత సర్పంచ్ లనే పర్సన్ ఇన్చార్జులుగా కొనసాగించారని ,గతంలో జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, చట్టబద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

## సంగారెడ్డి జిల్లా, ఐడిఏ బొల్లారం పోలీసు స్టేషన్ నూతన భవనానికి

### శంకుస్థాపన చేసిన లోక్ సభ ఎంపీ రఘునందన్ రావ్,

**స్థానికి ఎం.ఎల్.ఎ. గూడెం మహిపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి అంజిరెడ్డి**



**సంగారెడ్డి కాంసెప్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 15**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్టీ జోన్-II ఐజి వి.సత్యనారాయణ, ఐపిఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ హెటిరో ల్యాబరేటరి డైరెక్టర్ మోహన రెడ్డి, యాజమాన్యం.ఈ రోజు తేది: 15.06.2025 నాడు సంగారెడ్డి జిల్లా, ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పరిదిలో గౌరవ లోకసభ ఎంపీ రఘునందన్ రావ్, స్థానికి ఎం.ఎల్.ఎ. గూడెం మహిపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి అంజిరెడ్డి చేత్తుల మీదుగా ఐడిఏ బొల్లారం నూతన పోలీసు స్టేషన్ భవనానికి భూమి పూజ/ శంకుస్థాపన చేయడం జరిగిందని పటాన్ చెర్వు డియస్పీ ప్రభాకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. హెటిరో ల్యాబరేటవరి సంస్థ సుమారు రూపాయలు 3.5 కోట్ల వ్యయంతో కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించే విధంగా, అధునాతన హంగులతో బొల్లారం పోలీసు స్టేషన్ నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు తెలియజేశారు. ఈ నూతన పోలీసు స్టేషన్ భవనం అవుట్ రింగ్ రోడ్డు కు అతి సమీపంలో ఉండటం వలన స్టేషన్ పరిదిలో గల అన్నీ గ్రామాలకు సులువుగా చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్-II ఐజి వి.సత్యనారాయణ, ఐపిఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ . హెటిరో ల్యాబరేటరి డైరెక్టర్ మోహన రెడ్డి, బొల్లారం యస్.హెచ్.ఓ రవీందర్ రెడ్డి, సబ్-డివిజన్ ఇన్స్పెక్టర్స్ మరియు హెటిరో ల్యాబరేటరి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో క్రీడా పోటీలు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రిక)**



రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 18న ఆలేరు మండల స్థాయి ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఆలేరు నందు నిర్వహించబడునని ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ఎంపికలలో 3వ తరగతి పూర్తిచేసిన ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థిని విద్యార్థులు 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ఎంపికలో అర్హులని తెలిపారు.ఎంపికలో పాల్గొనే వారు బోనఫైడ్, ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలిపారు.ఎంపిక విధానం 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్ స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల రన్నింగ్ షెటిల్ రన్ మెడిసిన్ బాల్పుట్ వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ అంశాలలో టెస్టులు నిర్వహించబడును.వివరాలకు గడసంతల మధుసూదన్ ఫిజికల్ డైరెక్టర్ 9000989671 ని సంప్రదించాలని తెలిపారు.

## వయోధికుల సంరక్షణ పై అవగాహన పెంపొందించాలి

**సిరిసిల్ల సీనియర్ సిటిజనుల పిలుపు**

**సిరిసిల్ల టౌన్ జూన్ 15(తెలంగాణ పత్రిక)**



వయోధికుల సంరక్షణ కోసం ఏర్పడ్డ సెక్షన్ల పై గ్రామాలు మండలాల్లో అవగాహన కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం లో అవగాహన సదస్సు లో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా శాఖ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య చ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా ఇటీవల విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అధ్యక్షులు చేపూరి బుచ్చయ్యతో కలిసి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడారు. సీనియర్ సిటిజనులు అందరూ 70 ఏళ్ల ఆయుష్మాన్ భవ కార్డును వినియోగించుకోవాలని కోరారు. సీనియర్ సిటిజనులకు ఎలాంటి సమస్య ఎదురైన వెంటనే కమిటీకి తెలపాలని దీనికి పరిష్కారంగా కేసులను ఆర్డిఓకు అందించడం జరుగుతుందన్నారు. ఆర్డీవో సమక్షంలో కౌన్సిలింగ్లో పాల్గొనడానికి ఉత్సాహవంతులైన మేధావులు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా రివర్స్ మాటి కేజీ గురించి వివరించారు . ఏనుగుల ఎల్లయ్య మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లు ధైర్యంగా ప్రతి పనిని చేయించుకోవడానికి ముందుకు రావాలన్నారు. కోశాధికారి దొంత దేవదాసు వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఇందులో గుడ్ల శ్రీధర్, కైలాసం విద్యాసాగర్, గజ్జల్లి రామచంద్రం,ఆంకారపు జ్ఞానోభా, సభ్యులు పాల్గొన్నారు.

## జొన్నల పైసల్ కోసం ఇంకెన్ని రోజులు సారు....

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు..**

**తెలంగాణ పత్రిక-బోథ్ -జూన్ 15 :-**




బోథ్ మండల కేంద్రంలో ఆర్థిక సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయ రంగాన్ని రైతులు తమ ప్రేమతో తమ పంటభూమిలో సాగుచేసిన జొన్న పంటని గత నెల రోజుల క్రితం మార్కుఫెడ్ ఆధ్వర్యంలోని (పిఎసీఎస్) కి జొన్నలు అమ్ముకున్న రైతులకి ఇంత వరకు తమా బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు జమ చేయలేనటువంటి రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటికైనా రైతుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని రైతులకు జొన్నల డబ్బులు తొందరగా ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ పార్టీ కోరుతుంది రుణమాఫీ కాకా, సకాలంలో పంట పెట్టుబడి కింద ఆర్థిక భరోసా సహాయం అందక, మరొక పక్క బ్యాంక్ పంట రుణాలు సరైన సమయంలో అందక పోవడంతో రైతులు తమ ఆర్థిక స్థితి బాగాలేకపోవడం మూలంగా తాను కష్టపడి పండించిన జొన్న పంటని అమ్ముకున్న ఇప్పటి వరకు జొన్నల డబ్బులు జమ కాలేటువంటి పరిస్థితిలో రైతుల చేతిలో డబ్బులు లేక ప్రస్తుత పరిస్థితిలో పంట భూమిలో విత్తనాలు కొనుక్కొని విత్తనాలు వేసుకునే సమయనీకి రైతుల చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎకరానికి 15000 డబ్బులు జొన్నల డబ్బులు కోసం వేయి కళ్ళతో కనులతో వేచి చూస్తున్నా రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు జమ చేయాలని త్వరగా సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ రెండు,మూడు రోజులలో డబ్బులు జమచేయలేకపోతె రైతులతో కలిసి రోడ్ మీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు బి గోవర్ధన్ ఎల్ నరేష్.కార్తీక్. మున్షిప్. పి సంతోష్. పాల్గొనడం జరిగింది.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకై మండల స్థాయిలో క్రీడా పోటీలు.

**రాజాపేట.... ఎంఈఓ చందా రమేష్.**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 15 ( తెలంగాణ పత్రిక)

నాలుగవ తరగతి లో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు మండల స్థాయిలో జూన్ 16 నుంచి 19వ, తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడతాయని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు..ఈ పరీక్షలో పాల్గొనడానికి అర్హతలు వివరించారు. 2016 సెప్టెంబర్ 1వ, తేదీ నుండి 2017 ఆగస్టు 31వ, తేదీ లోపల జన్మించి ఉండాలన్నారు. 24-25 విద్యా సంవత్సరం లో 3 వ, తరగతి చదివిన విద్యార్థులు తమ పేర్లు టీజీఎస్.తెలంగాణ.జీవో వి.ఇన్ పోర్టల్ నందు ఈనెల 15వ తేదీ, సా. 5.00 లోపు నమోదు చేసుకోవాలని కోరారు. 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్స్ రన్నింగ్. 6ఐ10 మీటర్స్ షటిల్ రన్., మెడిసిన్ బాల్ ఫుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సీబులిటీ అండ్ మెడికల్ టెస్ట్ లుంటాయన్నారు.మండల స్థాయిలో జరిగే పరీక్షలు ఈనెల 18వ తేదీ రాజపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు నిర్వహించబడుతాయని, వివరాలకై పి.మధు పీడీ మొబైల్ నంబర్ 9848584735 కు ఫోన్ చేయాలని ఎంఈఓ చందా రమేష్ తెలిపారు.

# సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, జూన్ 15, (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి పట్టణ ద్వారకాపురి కాలనీ రోడ్డులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి భట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిత్యం ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన పాత్రను పోషిస్తూ, పాలనలో నూతన ఒరవడులతో ముందుకు సాగుతున్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆలోచనలతో ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్న మహోన్నమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఎన్ ఎస్ యూ ఐ నాయుకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ నాయకుని దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**శివంపేట/తెలంగాణ పత్రిక 15**

శివంపేట మండలం పిలుట్ల గ్రామనికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నాయిని దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నర్సాపూర్ సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరి కృష్ణ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ సర్పంచ్, అశోక్ రెడ్డి శ్రీశైలం యాదవ్ నాయకులు మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ గోవింద్ నాయక్ శేఖర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి మధు పిల్లి శివకుమార్ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లో డిప్యూటీ సీఎం బర్త్ డే వేడుకలు



**తెలంగాణ పత్రిక జూన్ 15 ఖమ్మం స్టాపర్/ వైరా**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు కృషి పట్టుదల నిబద్ధత గల గొప్ప రాజకీయ నాయకుడు మానవతావాది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సుస్థిర పాలనను అందించడానికి కృషి చేసే ప్రముఖ రాజకీయ నాయకుల ఒకరిగా పేరు గాంచిన మన భట్టి విక్రమార్క మల్లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా కు గురవుతున్నా అధికారులు పట్టించుకోరా...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**కరీంనగర్ టౌన్, జూన్ 15(తెలంగాణ పత్రిక)**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలోని 574 సర్వే నంబర్ లో గల 14 ఎకరాల 8 గుంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, ఆ భూమిలో ప్రైవేటు విద్యా సంస్థ వారు ఆక్రమించి అందులో కళాశాల భవనాలు నిర్మించారని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నా అధికారులు పట్టించుకోరా అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధికారులను ప్రశ్నించారు. ఆదివారం కరీంనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల పలుకుబడితో, ప్రభుత్వ అధికారుల అండదండలతో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ విద్యాసంస్థ వారు ఆక్రమించి, అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టి విద్యాసంస్థలను నడుపుతున్నారని, ఆ భూమిపై ప్రభుత్వ అధికారుల నియంత్రణ కొరవడిందని, ఆ భూమిపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం దారుణమని, 2012లో అప్పటి తహసిల్దార్ 574 సర్వే నెంబర్ లోని 13 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమిని ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులకు లేక కూడా రాశారని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యం తన పలుకుబడితో అధికారులతో కుమ్మక్కై 574 సర్వే నెంబర్ ను 8 బై నెంబర్లను ఖాతాలుగా కేటాయించుకొని కబ్జా చేశారని,574/1 నుండి 574/7 వరకు ఒక్కొక్క బై నెంబర్ లో 1 ఎకరం 37 గుంటల భూమికి ఖాతా నెంబర్లు సృష్టించారని,అందుకు అధికారులు సహకరించారని శ్రీనివాస్ ఆరోపించారు.కేవలం 574/8 లో మాత్రమే 30 గుంటల భూమి ప్రోహిబిటెడ్ లిస్టులో కనిపిస్తుందని, మిగతా బై నెంబర్లతో కూడిన భూమిని కూడా జాబితాలో చేర్చాలన్నారు. ఇండియన్ జియో ప్లాట్ ఫామ్ ఆఫ్ ఇస్రో అనే శాటిలైట్ మ్యాప్ లో 574 సర్వే నెంబరును పరిశీలించగా 574/2లో జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన కార్యాలయం ఉన్నట్లుగా చూపిస్తుందని, మిగతా సర్వే నెంబర్ల ఖాతాలో జ్యోతిష్మతి కళాశాల భవనాల నిర్మాణ సముదాయం కనిపిస్తుందని తెలిపారు.కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని యదేచ్ఛగా కబ్జా చేసి ప్రైవేటు విద్యాసంస్థ నడుపుతున్న వాటిపై సమగ్రమైన విచారణ జరిపి హద్దులు నిర్ణయించి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ఎత్తున భూమి కబ్జాకు గురవుతుంటే అధికారులు చూస్తూ ఊరుకోవడం సరైనది కాదని, ఇంటి జాగ కోసం ప్రభుత్వ భూమిని పేదలు ఆక్రమిస్తే తక్షణమే స్పందించి వారిని బెదిరించి కేసులు బనాయించి పంపించే అధికారులు ఇంత పెద్ద ఎత్తున కబ్జాకు గురైన భూమిని గుర్తించకపోవడం విచారకరమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి 574 సర్వే నెంబర్ ను, కబ్జాకు గురైన 14 ఎకరాల 8 గంటల భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని,కబ్జా చేసిన విద్యాసంస్థ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో మంది పేదలు తిమ్మాపూర్, నుస్తులాపూర్ గ్రామాలలో ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక కిరాయి ఇండ్లల్లో నివసిస్తున్నారని వారం ఓదరికీ ఈ భూమిని పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు,భూ పోరాటాలు నిర్వహిస్తామని శ్రీనివాస్ తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నాయకులు మామిడిపల్లి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

# ఓదెల మల్లికార్జున స్వామి నీ దర్శించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి.

**ఒగ్గు డోలు చప్పుళ్ళు,కావడి సల్ల తో ఘనస్వాగతం పలికిన గొల్ల కురుమలు**

**పూర్ణ కుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**









**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 15 ( తెలంగాణ పత్రిక )**

పెద్దపెల్లి జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర గనుల కార్మిక శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం వారు మాట్లాడుతూ.నాకు మంత్రి పదవి వస్తె నూటొక్క కొబ్బరి కాయలు కొడతా అని నా అభిమాని అల్లం సతీష్ మొక్కుకున్నారనిమొక్కు తీర్చడానికి ఆలయానికి వచ్చామని తెలిపారు.ఈ ఆలయాన్ని మా నాన్న కాక వెంకటస్వామి ఎన్నోసార్లు దర్శించుకున్నారని ఈ ఆలయానికి ప్రజల సౌకర్యార్థం కాక వెంకటస్వామి సీసీ రోడ్డు నిర్మించారని. పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని, మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తాను తన కుమారుడు ఎంపీ వంశీకృష్ణ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని ,ఎంపీ నిధులనుండి ఆలయనికి భారీ నిధులు మంజూరుచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ అల్లం సతీష్ శ్రీనివాస్ గౌడ్ బండి సది శ్రీధర్ స్టేలిన్ భిక్షపతి ఎర్రయ్య రవీందర్ శ్రీనివాస్ శివ సజాద్ రాజేశం కాకా అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర ఆలయంలో వరసిద్ధి వినాయక కల్యాణ మహోత్సవం వేడుక



**చర్ల జూన్ 15 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో ఉన్న తేగడ గ్రామంలో ఆదివారం వరసిద్ధి విఘ్నేశ్వర కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో సందర్భంగా ఆదివారం ఉదయం గ్రామస్తులు గంగ నీళ్లు తెచ్చి గణపతికి లక్ష గరికార్చన, సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక కల్యాణ మహోత్స వం కన్నుల పండుగగా జరిగించారు గ్రామస్తులు. ఈ కార్యక్రమాని గ్రామస్తులు, పెద్దలు దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందిచ్చారు. అంతేకాక గణపతి పూజ, లక్ష్మి గణపతి, ప్రధాన కలశ స్థాపన, నిర్వహించారు. సాయంత్రం విఙ్ణేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ విగ్రహాలని గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి, అనంతరం పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు, దాతలు పెళ్లి పీటల మీద కూర్చుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలు ఇచ్చిన విరాళాలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వేద పండితులు వారికి ఆశీస్సులను అందించి, గ్రామ ప్రజలు దాతలు, పిల్లలు, పెద్దలు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో వేధపండితులు, భక్తులు, గ్రామస్తులు, పెద్దలు, పిల్లలు, దాతలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రెండు వేల ఆర్థిక సహాయం అందించిన పోతుల నరసయ్య..



**వీణవంక ప్రతినిధి,జూన్ 15( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల రాజవ్వ అనారోగ్యం తో మరణించగా విషయం తెలిసి రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమారుడు సమ్మయ్య కు 2,000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట మాజీ వార్డ్ మెంబర్ చింతల రాజయ్య, ఉయ్యాల రాజు, అడిగొప్పుల వెంకయ్య, చింతల సమ్మయ్య,తిరుపతి, కుటుంబ సభ్యులు పలువురు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సిరిసిల్లలో "మన ఆలోచన.. మన సాధన సమితి" జెండా ఆవిష్కరణ



**సిరిసిల్ల టౌన్ జూన్ 15 (తెలంగాణ పత్రిక)**

సిరిసిల్ల పాత బస్టాండ్ నూతన సాక్షిగా "మన ఆలోచన మన సాధన సమితి" జెండాను ఆదివారం ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిబాపూలే ఆలోచన విధానంతో బీసీలు అందరూ ఐక్యవేదిక కిందికి రావాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు. గాంధీ చౌక్ లో కన్వీనర్ వెంగళ లక్ష్మణ్ జెండా ఆవిష్కరించగా, పాత బస్టాండ్ నేతన్న విగ్రహం వద్ద కన్వీనర్ డాక్టర్ జనపాల శంకరయ్య జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట్ యాదవ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ఉద్యోగాల అవకాశాలను బీసీలకు కేటాయించిన సీట్లు తాను మారు కాకుండా ఉండాలంటే ప్రశ్నించే తత్వం బీసీ బిడ్డలలో రావాలని కోరారు. జనపాల శంకరయ్య మాట్లాడుతూ అత్యధికంగా బిసి జనాభా ఉన్న అనైక్యత కారణంగానే ప్రశ్నించే తత్వం లోపిస్తోందన్నారు. ఇతరులకు వంద పాడటం ఆపేసి ఐక్యంగా ముందుకెళితే భవిష్యత్తు బీసీల దేని అన్నారు. వెంగల లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఏనుగుల ఎల్లయ్య, కోడం నారాయణ మాట్లాడారు. ఇందులో గజ్జెల్లి రామచంద్రం ముత్తయ్య గౌడ్, కైరం కొండ నర్సింగ్, బూర దేవానందం, తడుక శ్రీహరి, దుంపటి కిషన్, మిరియాల లక్ష్మణరావు, బాల రామస్వామి, మేన రాములు, లైసెట్టి వెంకటేశం, వడ్లకొండ తిరుపతి పాల్గొన్నారు.

# వీణవంక వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు..



**వీణవంక ప్రతినిధి,జూన్ 15( తెలంగాణ పత్రిక)**

వీణవంక మండల కేంద్రంలో శనివారం సాయంత్రం శివాలయం ప్రాంగణంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వీణవంక వారి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ లో భాగం గా పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..వాసవి డయాగ్నోస్టిక్స్ వారి సహకారం తో ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు.మన దేశ జవాను గా పని చేసి రిటైర్ వోరెం వెంకటయ్య , మల్లారెడ్డి నీ శాలువాతో సన్మానించారు.చెప్పులు కుట్టు మోచి పని చేసుతున్న వారికి గొడుగులు అందజేశారు.సరస్వతి పథకం కింద 100 లాంగ్ నోట్ బుక్స్ ని నిరు పేద విద్యార్థులకి అందజేశారు. వెంకటరమణ ఎలక్ట్రికల్స్ వారి ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి, క్లబ్ సభ్యులు రామిడి శ్రీనివాస్, హరిబాబు, స్వాతి, రవి అల్లెంకి రమేష్, వాసవి క్లబ్ సభ్యులు, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను అందజేసిన వీణవంక పోలీసులు..



**వీణవంక ప్రతినిధి, జూన్ 15( తెలంగాణ పత్రిక)**

వీణవంక మండలం ఎలుబాక గ్రామానికి చెందిన ఉట్ల సహన పోగొట్టుకున్న సెల్ఫోన్ను వీణవంక పోలీసులు సీఈ ఐఆర్ టెక్నాలజీ స్వాధీనం చేసుకుని ఆదివారం బాధితురాలికి ఏస్ఐ ఆవుల తిరుపతి అందించారు. ఉట్ల సహన మే నెల లో సెల్ఫోన్ పోగొట్టుకోగా పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా, కానిస్టేబుల్ రఘుపతి సీఈ ఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి,సెల్ఫోన్ స్వా ధీనం చేసుకుని ఉట్ల సహన కు ఏస్ఐ ఆవుల తిరుపతి అప్పగించారు.

## మానవత్వం చాటిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**మందమర్రి టౌన్ జూన్ 15 (తెలంగాణ పత్రిక)**

మందమర్రి పట్టణానికి చెందిన అఖిలేష్ అనే యువకుడు రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చేయి విరిగిపోయి అత్యవసర చికిత్స అవసరమైన సందర్భంలో, విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన, తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి 180,000 రూపాయల ఎల్ ఓ సి విడుదల చేసి, యువకుడి ప్రాణాన్ని కాపాడారు. ఈ సహాయంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేష్ ప్రస్తుతం నిలకడగా ఉండగా అతని కుటుంబ సభ్యులు మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం



**మందమర్రి టౌన్ జూన్ 15 (తెలంగాణ పత్రిక)**

మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా మందమర్రి పట్టణానికి విచ్చేసిన కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలుకుతూ శాలువా మరియు గజామాలతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏదుకోల, పవన్ కుమార్, మైనార్టీ నాయకులు, ఎండి, ఇషాక్వే,ముల శ్రీనివాస్, యువ నాయకులు ఎండి, జావిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ పట్టణంలో మొదలైన రోడ్ వెడల్పు పనులు

**మటన్ మార్కెట్ వద్ద కూల్చివేతలను ప్రారంభించిన అధికారులు.**

**అమరవీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం వరకు కూల్చివేతలు.**





**వేములవాడ, జూన్, 15 తెలంగాణ పత్రిక.**

వేములవాడ పట్టణంలో మొదలైన రోడ్ వెడల్పు పనులు మటన్ మార్కెట్ వద్ద నుండి కూల్చి వేతలను ప్రారంభించిన అధికారులు. అమరవీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం వరకు కూల్చివేతలు. ఇప్పటికే 60 మంది వరకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించిన ప్రభుత్వం. మిగతా వారి చెక్కులను కోర్టులో డిపాజిట్ చేసినట్లు అధికారుల వెల్లడి.పోలీస్ లతో బందోబస్తు ఏర్పాటు చేసి కూల్చివేస్తున్న అధికారులు.మూలవాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం వరకు రోడ్ వెడల్పు కోసం 47 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.మరో మూడు నాలుగు రోజుల్లో పూర్తి కానున్న కూల్చివేతలు.

# భూ నిర్వాసితులకు నష్ట పరిహార చెక్కుల పంపిణీ

**ఇప్పటి వరకు 70 మందికి నష్టపరిహారం చెక్కులు అందించిన జిల్లా కలెక్టర్**

**సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 15**

వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 20 మందికి చెక్కులు అందజేశారు. ఇప్పటిదాకా మొత్తం 70 మందికి చెక్కులు అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి. రాధాబాయి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులే ప్రజలను దోచుకుతిన్నారు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ)



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జూన్ 15**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. గడిచిన గత పది ఏళ్లలో ప్రజలను దోచుకు తిన్నది బిఆర్ఎస్ నాయకులేనని ఇప్పుడు ఆ నాయకులే సత్య హరిశ్చంద్రుల్ల మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.సెస్ లో జరిగిన కోట్ల రూపాయల అవినీతి కుంభకోణం బయటకు రాకుండా అగ్ని ప్రమాద డ్రామా ఆడింది బిఆర్ఎస్ నాయకులేనని, కోట్లకు పడగలెత్తి ప్రజల సొమ్ములతో బార్ ను నడుపుతూ సెస్ కు కట్టవలసిన ఆరు లక్షల రూపాయలను కట్టకుండా ఎగవేతదారులుగా ఉన్నది బిఆర్ఎస్ నాయకులేనని పేర్కొన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజల అవసరమయ్యే ఇసుక వనరులను హైదరాబాదు లాంటి సుధీర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, అవినీతి విషయంలో లైవ్ డిటెక్టర్ పరీక్షలు చేయాల్సి వస్తే అది బిఆర్ఎస్ నాయకులకు ముందుగా చేయాలని తెలిపారు.బిఆర్ఎస్ చేసిన దోపిడి పాలనను ప్రజలు అంతమొందించి, ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టడంతో సువర్ణ పరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి పై మరో మారు ఆవాక్కులు చేవాక్కులు పెలితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నర్సింగం గౌడ్, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, డైరెక్టర్లు ఆరేపల్లి బాలు, పొన్నాల పర్శ రాములు,మండల నాయకులు గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, బైరినేని రాము, గడ్డం మధుకర్, మునిగల రాజు, గుగ్గిల భరత్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, చెన్నమనేని ప్రశాంత్, మీరాల శ్రీనివాస్, కోల శంకర్, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ భూమ్ రెడ్డి సేవలు మరువలేనివి

**రెడ్డి ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ..**

**చాడ శోభ కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు..**





**చిగురుమామిడి,జూన్ 15 (తెలంగాణ పత్రిక):**

ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి జనరల్ సర్జరీగా పేరుగాంచి, ఎంతోమంది పేదలకు వైద్యం అందించిన వొంటెరి భూమ్ రెడ్డి మృతి చాలా బాధాకరమని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో భూమిరెడ్డి సంతాప సభను రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రముఖ డాక్టర్ గా భూమ్ రెడ్డి అందించిన సేవలను ప్రజలకు వివరించారు.మొదటి ప్రధానమంత్రి నెహ్రూ కు సైతం భూమ్ రెడ్డి వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు.ఇతర దేశాల నుంచి ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కరీంనగర్ కేంద్రంగా వైద్య సేవలు అందించారని చెప్పారు. రేకొండలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ చాడ శోభ కుటుంబాన్ని రెడ్డి ఐక్యవేక సంఘం నాయకులు పరామర్శించి,వారి మృతికి గల కారణాలను వారి కుమారులైన శ్రీధర్ రెడ్డి, మురళీధర్ రెడ్డిని అడిగి తెలుసుకుని ఓదార్చారు.ఈ సంతాప సభలో రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కాంతాల మహిపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షుడు సందిరాజు రెడ్డి,జంగ రాజిరెడ్డి,పూల లచ్చిరెడ్డి,ఇంద్రసేనారెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,లంబాడిపల్లె రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లాల మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మోరపల్లి సంపత్ రెడ్డి, కర్ర అశోక్ రెడ్డి,కాటం తిరుపతిరెడ్డి,రేకుల శంకర్ రెడ్డి, వెంకట రమణారెడ్డి,పన్యాల దశమంత రెడ్డి,సాగర్ రెడ్డి,శ్యామకూర రాజిరెడ్డి,శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ల నిర్మాణం అభినందనీయం

**భద్రాద్రి యాడ్స్ సంస్థ మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్సు షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 15జూన్ ( తెలంగాణ పత్రిక)లక్ష్మీవిపల్లి/కొత్తగూడెం :**

వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాద్రి యాడ్స్ సంస్థ స్వచ్ఛందంగా బస్సు సెల్టర్లను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఈ సంస్థను ఆదర్శనంగా తీసుకొని ఇతర సంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు తమ సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డు, ఇల్లందు, పాల్వంచ క్రాస్ రోడ్డులో భద్రాద్రి యాడ్స్ సంస్థ నిర్మించిన మూడు బస్సు షెల్టార్లను ఆదివారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాటాడుతూ బస్సులకు వెచ్చివెండి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో బస్సు షెల్టార్లను నిర్మించారని, వీటి నిర్వహణ భాధ్యత గ్రామ పంచాయతీలకు, అధికారులకుంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 13 ప్రధాన సెంటర్లలో బస్సు షెల్టర్ల నిర్మాణంకోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘు రామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, భద్రాద్రి యాడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డేవిడ్ రాజు, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**డిగ్రీ కళాశాల భవనాల మరమ్మతులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 15 జూన్ ( తెలంగాణ పత్రిక)లక్ష్మీదేవిపల్లి/కొత్తగూడెం :**

నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్య సంస్థ, వసతి గృహాలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, వైద్యసిబ్బంది ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో రూ.35లక్షల పంచాయతి రాజ్ నిధులతో చేపట్టనున్న భవనాల మరమ్మతు పనులకు ఆదివారం కూనంనేని శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశాయని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరిస్థితులను అధిగమించి విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక ద్రుష్టి సారించామని తెలిపారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, ప్రభుత్వ విద్యసంస్థల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, విద్యుత్, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతోందని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరైన నిధులను పెద్దమొత్తంలో విద్యాసంస్థలకు కేటాయిస్తున్నామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ సి పద్మ, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, మంద వెంకటేశ్వర్లు, చారి, అఫ్సర్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జూన్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో గత పది రోజుల క్రితం, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏదుల ఆదినారాయణ కుటుంబానికి, తన చిన్ననాటి మిత్రులు 1991– 92 పదవ తరగతి మిత్రుల బృందం, ఆదివారం రోజున ఆయన దశదినకర్మకు హాజరై, వారి కుటుంబానికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ.. 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి, వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేస్తూ.. ఏదుల ఆదినారాయణ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ మిత్రులు కొనకంచి నాగమల్లేశ్వరరావు, కోరే పాపయ్య, బత్తుల లక్ష్మణ్, మేడి మల్లేష్, నేరెళ్ల వేమన, పింగిలి సాయిరెడ్డి, నూకల ఉపేందర్, కుండే కిషన్, చెన్న బోయిన లక్ష్మణ్, సదువాల వీరస్వామి, పొన్నం మల్లేష్, బొమ్మ గాని సాంబయ్య, తండ యాకాంబ్రం, ఈసం రమేష్, చుంచా బాలయ్య, మరుపాల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, జూన్ 15(తెలంగాణ పత్రిక)**

మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు , పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.ఈ కళ్యాణంలో పీటలపై పాల్గొన్న దంపతులు ఎస్ జగ్గారెడ్డి సుకన్య దంపతులు, సుధీర్ రెడ్డి సౌమ్య దంపతులు, బీ లక్ష్మీనరసింహారావు పావని దంపతులు పాల్గొన్నారు.

# యువతకు గంజాయి పై అవగాహన

తెలంగాణ పత్రిక :జూన్ 15 ఖమ్మం స్టాపర్ /వైరా



వైరా లోని గంజాయి ప్రభావిత ప్రాంతాల నుంచి అనుమానితులైన యువకులను వైరా పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి వైరా ఎస్సై పి రామారావు గంజాయి పై అవగాహన కల్పించారు. గంజాయి అమ్మిన, తాగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చించారు .యువత పెడ మార్గంలో ప్రయాణించవద్దని చక్కని బంగారు భవిష్యత్తు వారి చేతులారా ఆగం చేసుకోవద్దని ఆయన అన్నారు .తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల సేవించడం వలన క్యాన్సర్ తదితర రోగాలకు గురవుతారని ,గంజాయి త్రాగటం వలన వారి భవిష్యత్తు ఆగమవుతుందని యువత ఆలోచించాలని ఆయన కోరారు.

# ప్రధాని నరేంద్ర మోది ప్రజా అభీష్ట నాయకుడు : కుమారస్వామి గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రిక)



భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రజలకు సూపరి పాలన అందిస్తున్న ప్రజా అభీష్ట నాయకుడని బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి క్రిష్ణ, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారజిపేట లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు.పేద మధ్యతరగతి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు దేశంలో ప్రవేశపెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదని అన్నారు.దేశ భద్రత తో పాటు ఆర్థిక అభివృద్ధి మోది ప్రధానిగా ఉన్న 11 ఏళ్లలోనే జరిగిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేషత్వం అమరేందర్,శక్తి కేంద్రం ఇంచార్జ్ లు కళ్లెపు యాదగిరి గౌడ్ వద్దేపల్లి కిషన్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన,మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్,కట్ట అమరేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు గాజుల సారయ్య,కాంద్రాజు శ్రీనివాస్,కృష్ణమూర్తి, అంజయ్య,మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి జి పరశు రాములు,చింత గింజ భాస్కర్ భరత్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 15 జూన్ ( తెలంగాణ పత్రిక)

సోమవారం 16-06-2025 రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతులు పాల్గొననున్నారు. జిల్లా అధికారులందరూ ఇట్టి కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి దరఖాస్తులు సమర్పించడానికి ఐ డి ఓ సి కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

# రేగోడు మండలంలో జోరుగా అక్రమ కలప రవాణా సాగిస్తున్న కలప వ్యాపారులు...

(తెలంగాణ పత్రిక రేగోడు15).



రేగోడు మండలంలో కలప వ్యాపారులు రైతుల దగ్గర తక్కువ ధరకు చెట్టును కొనుగోలు చేస్తూ అక్రమంగానే చెట్లను నరుకుతూ అక్కడక్కడ కొట్టిన కట్టెను డంప్ చేసి ప్రభుత్వ సెలవు దినాల్లో ట్రాక్టర్లలో, లారీలలో ను కట్టెను నింపుతూ లారీ లోడు నింపుడు అయినప్పటికీ వ్యవసాయ పొలాల మధ్య ఉంచుతూ చీకటి పడగనే లారీల మీద తాడిపత్రి కప్పి అక్రమంగానే కలపను లారీలలో , ట్రాక్టర్లలో కలపను తరలిస్తున్నారు. చెట్టును కొట్టాలంటే సంబంధిత అధికారుల దగ్గర పర్మిషన్ తీసుకోవాలి, కలప వ్యాపారులు మాత్రం చెట్లను నరకపుతున్నారు కానీ అధికారుల దగ్గర పర్మిషన్ తీసుకుంటున్నారో లేదో కానీ రాత్రి సమయంలో మాత్రం కలపను తరలిస్తున్నారు. పర్మిషన్లు తీసుకుంటే దర్జాగా పట్టపగలు కూడా కలపను తీసుక పోతారు కానీ ప్రభుత్వ సెలవు దినాల్లోనే కలప వ్యాపారులు కలపను రవాణా చేస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలప వ్యాపారులపై నిగా వుంచి అక్రమంగా కల ప రవాణా చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సింది ఎంతైనా ఉంది.

# టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన హుజురాబాద్ యువ నాయకులు

హుజురాబాద్ జూన్ 15 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడును హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హుజురాబాద్ నియోజకవర్గం స్థానిక సంస్థల విషయంపై చర్చించి యువతకు మంచి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది.రాజకీయ సమస్యలపై దృష్టి పెట్టాలని పిసిసి ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్,హుజూరాబాద్ నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ అసెంబ్లీ అధ్యక్షుడు ,బోయిని హనుమానుప్రసాద్, కమలాపూర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు, బొంకూరికుమార్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ,బొంకూరి రమేష్,పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ

**- టిడబ్ల్యూజేఫ్ బలోపేతానికి కృషి చేయండి.**

**- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

హుజురాబాద్, జూన్ 15 (తెలంగాణ పత్రిక)





రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వార్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్యక్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాలకుల పక్షాన చేరి పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేని సంఘాలకు సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల పట్ల నమ్మక విశ్వాసం కోల్పోయారని, అందుకే ఆయా సంఘాల నుంచి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, పాలకుల వివక్ష వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలను నల్లగొండ సత్తయ్యకు అప్పగిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడితాడు బాపు రావు, ఫెడరేషన్ నాయకులు గాదె కరుణాకర్ రావు, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, కొమ్ము గణేష్, చట్ల శంకర్, గుండి కిరణ్, సురేష్, శంకర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ ని ప్రకటించాలి....

## పెండింగ్ డిఏ లను, బిల్లులను చెల్లించాలి: టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్ డిమాండ్....

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 14



రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పిఆర్సి ని ప్రకటించి, పెండింగ్ లో ఉన్న డిఏ లను మరియు బిల్లులను తక్షణమే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక మల్లు స్వరాజ్యం ట్రస్టు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పిఆర్సి ని ప్రకటించి పెండింగ్ డిఏ లను,బిల్లులను చెల్లించాలని,పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటును పూర్తిగా నిలిపివేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడిని, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని,అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని,ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,317 బాధితులందరినీ వారి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు కేటాయించాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,విద్యారంగానికి బడ్జెట్ ను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు 15 శాతం నిధులు కేటాయించాలని,మోడల్ స్కూల్,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని,కెజిబివి,యుఆర్ఎస్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,అన్ని కేటగిరిల పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేయాలనీ,ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు.విద్యా రంగ,ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం ఇంకా తన తాత్సారాన్ని ఇలాగే కొనసాగిస్తే టిఎస్యుటిఎఫ్ పక్షాన పోరాటాలకు సిద్ధపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షులు,మల్లేష్, ట్రెజరర్ రాజారామ్,జిల్లా కార్యదర్శులు జనార్ధన్, సాయన్న,బాబులు, శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు రఘు,రాజేశ్వర్, ప్రభాకర్,లింగం, బాలరాజు ,లింబగిరి స్వామి,రవీందర్, భూమేశ్వర్,బాజన్న, సుధాకర్ శ్యామ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి జి సరిత**




అడవిదేవులపల్లి/ జూన్ 15/ తెలంగాణ పత్రిక:

వానాకాలం 2025- 26 సంవత్సరానికి గాను నూతనంగా పాస్ బుక్కులు వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి సరిత తెలిపారు 5 వ తేదీ జూన్ 2025 వరకు పాస్ బుక్స్ వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, రైతు భరోసా కు అప్లికేషన్ ఫారం తో పాటు పాస్ పుస్తకం జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు ఖాతా జిరాక్స్ జతపరిచి వ్యవసాయ విస్తరణ అధికారులకు జూన్ 20వ తారీకు వరకు ఇవ్వాలని కోరారు అంతేగాక గతంలో రైతు భరోసా పథకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు

# నూతన పెట్రోల్ పంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల్ హుమ్నాపూర్ గ్రామం చాల్కి చౌరస్తా లో నూతనంగా ఏర్పాటైన డ్యాన్ని ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించి దేవానంద్ కుమారుడు డనియల్ కి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం న్యాల్కల్ మండల మాజి జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ మాజి న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి నాయకులు చంద్రన్న పాటిల్ కైరత్ పటేల్ శ్రీకాంత్ రెడ్డి అశోక్ మహమ్మద్ అనిల్ సుధాకర్ రెడ్డి మోహన్ రెడ్డి ఉమేష్ పాటిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జూన్ 15 (తెలంగాణ పత్రిక)



స్నేహం చిరకాలం నిలిచే బంధం అని మరోసారి నిరూపితమైన సందర్భంగా, ముల్కనూర్‌లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ ఒక భావోద్వేగ వేదికగా మారింది. 2006-07 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, 18 సంవత్సరాల వేడుకను ఆదివారం సమ్మేళనంగా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రద్ధాభిమానాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా చనిపోయిన మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. కాలంతోనూ మారని మమకారాన్ని ప్రతిబింబించేలా, నాటి రోజుల్ని గుర్తు చేసుకుంటూ, ఒకరితో ఒకరు కౌగిలించుకుని ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఈ జ్ఞాపకాల సందడి మధ్యే పాఠశాలలో వారికి బోధించిన ఉపాధ్యాయుల్ని ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థుల అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సంఘటనలు అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. సమ్మేళనం శుభాకాంక్షలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా సాగింది. అనంతరం అందరికీ జ్ఞాపికలు పంపిణీ చేసి, విందు భోజనంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ వేడుకలో పూర్వ ఉపాధ్యాయులు బేరె యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, చంద్రమౌళి, నరోత్తం రెడ్డి, కిరణ్, శ్రీనివాస్, రాములు సత్యవతి, లత, పూర్వ విద్యార్థులు అరుణ్, వంశీ, రామకృష్ణ, కిరణ్, మాధవరావు, తిరుపతి, శ్రీకాంత్, సదానందం, అనిల్, శ్రీధర్, శిరీష, ప్రియ వాణి, అనూష, దివ్య, మానస తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ క్షేత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరసంఘం మండల మాజి ఎంపిటీసీ రజినీ సంతోష్ మల్లి పాటెల్ ఆహ్వానం మేరకు కక్కర్వాడ గ్రామంలో నిర్వహించిన నూతన వ్యవసాయ క్షేత్ర ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ ఝరసంఘం పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా మాజి సర్పంచ్ భోజి రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వివేక్ ను సన్మానించిన రెడ్డమైన రవీందర్



**గజ్వేల్ ప్రతినిధి, జూన్ 15,(తెలంగాణ పత్రిక):**
రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ ను గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్ ఆదివారం సన్మానించారు. గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్ల గ్రామంలో ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి గా నియమితులైన తర్వాత గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతోని మంత్రి వివేక్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గం నలుమూలల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం పని చేయాలనీ పార్టీ క్యాడర్ కు పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు సందేశం ఇచ్చారు.

## అరకపట్టి పొలం దున్ని కూసుమంచిలో ఏరువాకకు మంత్రి పొంగులేటి శ్రీకారం

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 15)**



రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి కూసుమంచి : రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజవర్గం పర్యటనలో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ఏరువాక కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. అరక పట్టి పొలం దున్నారు. రైతు సోదరులకు, మహిళా కూలీలకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది మంచి వర్షాలు పడి పాడిపంటల ఎగుమతిలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

## మంత్రి ని కలిసిన సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ హైమావతి.

**హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 15 ( తెలంగాణ పత్రిక)**



సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హైమావతి ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. అనంతరం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన పథకాల అమలు తీరును ఏ విధంగా ప్రజలలో తీసుకెళ్లాలో అదేవిధంగా ప్రజా సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ఉండాలని కలెక్టర్ మంత్రి చర్చించుకున్నారు.

## మహిళా సాధికారత దిశగా తెలంగాణ ఆర్టీసీ.

**రావాణా మంత్రి సహకారంతో ఆర్టీసీలో ఎలక్ట్రిక్**

**బస్సుకు మహిళ డ్రైవర్ గా సరిత..**

**హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రిక)**





ఆర్టీసీ డ్రైవింగ్ విభాగంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.తెలంగాణ లో ఆర్టీసీ లో తొలి మహిళా డ్రైవర్ గా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సిత్య తండా కు చెందిన వి.సరిత మిర్యాలగూడ డిపో లో జెబి ఎమ్ సంస్థ నుండిఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు మహిళా డ్రైవర్ గా విధుల్లో చేరారు. సరిత హైదరాబాద్ టూ మిర్యా లగూడ బస్సు ను నడుపుతున్నారని. గతంలో ఢిల్లీలో రవాణా సంస్థలో 10 సంవత్సరాలు డ్రైవర్ గా విధులు నిర్వహించారని, కుటుంబ పరిస్థితుల దృశ్య తనకు స్వస్థలం లో డ్రైవర్ గా అవకాశం ఇవ్వాలని ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో సంస్థ ప్రతినిధులతో మాట్లాడి తెలంగాణ ఆర్టీసీ మిర్యాలగూడ డిపో నుండి నియమించారు. తనకు అవకాశం ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళా డ్రైవర్ సరిత ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందని ఇప్పటికే మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రత్యేక పథకాలు ,తాజాగా ఆర్టీసీ లో మహిళా డ్రైవర్ గా అవకాశం ఇవ్వడం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షణ

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రిక)**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 600 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు,చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు కళాశాలలకు



ఇచ్చిన సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల సందడి నెలకొంది.స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం,శీఘ్ర దర్శనానికి రెండు సమయం పడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌ



కర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మాకర్త మానేపల్లి రామారావు తెలిపారు.భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# సోషల్ మీడియాలో కత్తులతో పోస్ట్ పెట్టిన వ్యక్తి అరెస్ట్

**నిందితుడు ధన్గట్ సుధీర్, అరెస్టు రిమాండ్.**

**ఇదివరకే ఇతని పై 9 కేసులు నమోదు**

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక- బోథ్,ఎడిబి ఆర్సీ-
ఆదిలాబాద్ పట్టణం కొత్త కుమ్మరివాడకు చెందిన నిందితుడు ధన్గట్ సుధీర్ తండ్రి పేరు శంకర్, మూడు నెలల క్రితం జిల్లాలోని మావల నందు పశువుల వాహనాన్ని ఆపి వాహన యజమానిని చంపుతానని బెదిరించి, డబ్బులు వసూలు చేసి దౌర్జన్యం చేసిన కేసులో పరారీలో ఉండడం జరిగింది. అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో, డాగర్లతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా శాంతి భద్రత ల సమస్యలను తలెత్తెల ప్రయత్నించినందుకు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రిక సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. పబ్లిక్ స్థలాల లో కత్తులతో ప్రదర్శనలు చేసి, పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకొని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా






ఉండే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితుడు గతంలో పశువుల వాహనం వద్ద డబ్బులు దౌర్జన్యం చేసిన కేసు, సోషల్ మీడియాలో కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా ఉన్న కేసు, స్థానిక ఎగ్జిబిషన్ యజమాని వద్ద డబ్బులను దౌర్జన్యంతో అడిగిన కేసు, పట్టణంలో మొత్తం తొమ్మిది కేసులో నమోదు అయినదని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేసి తగు చర్యలు తీసుకోవడం పడుతుందని తెలిపారు. ఇతనిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఐరితాండకు సంబంధించిన ఆళ్లపల్లి అనే గ్రామంలో పట్టుకోవడం జరిగిందని అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద నుండి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కత్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పాత్రిక సమావేశంలో ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి. సునీల్ కుమార్, మావల సీఐ కె స్వామి పాల్గొన్నారు.

# హ్యాపీ లైఫ్"పుస్తకావిష్కరణ చేసిన డ్యూపుటి సి ఎం

**మీ చేతుల్లో**

**రచయితలు :టి. వేణుగోపాల్ రెడ్డి, విజయార్కె**

**మఠంపల్లి, జూన్ 15(తెలంగాణ పత్రిక)**
సంతోషం లేని జీవితం ఎన్ని సంపదలు ఉన్నా పరిపూర్ణం కాదని..".తెలంగాణ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత టి. వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత. జర్నలిస్ట్ విజయార్కె కలిసి రాసిన వ్యక్తిత్వ వికాస రచన "హ్యాపీ లైఫ్.. మీ ఆనందం. మీ చేతుల్లో"పుస్తకాన్ని...ప్రగతి భవన్లో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ క్యాంప్ ఆఫీసులోతెలంగాణ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు



భట్టి విక్రమార్క ఆదివారం ఆవిష్కరించారు..ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి పుస్తకాల అవసరం ఉందని, ఈ పుస్తకం జీవితంలో సంతోషాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.సమాజానికి అవసరమయ్యే " హ్యాపీ లైఫ్ " పుస్తకాన్ని రాసిన రచయితలను అభినందించారు" పుస్తక రచయితల్లో ఒకరైన వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ"" ఆరు నెలల పాటు శ్రమించి, సంతోషకరమైన జీవితానికి ఉపయోగపడే ఎన్నో అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచాం జీవితంలో కోల్పోతున్న సంతోషాన్ని మీకు ఈ పుస్తకం పరిచయం చేస్తుంది"అన్నారు.రచయిత విజయార్కె మాట్లాడుతూ" సంతోషం లేని జీవితం, ఆత్మ లేని దేహం లాంటిది.. సంతోషాన్ని మించిన సంతృప్తి లేదు.అలాంటి సంతోషకరమైన జీవితాన్ని మీకు ఈ పుస్తకం ద్వారా అందించే ప్రయత్నం చేశామని."అన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..!

**ప్రజా సమస్యల పై ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే కేటీఆర్ పై అక్రమ కేసులు..!!**

**బిఆర్ఎస్ అధికార ప్రతినిధులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి , సుద్దాల చంద్రయ్య**

**హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 15 (తెలంగాణ పత్రిక)**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని హామీలు నెరవేర్చాలని,ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతున్న బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమంగా కేసులు పెడుతున్నారని అని బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి లు ఆరోపించారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోనిపార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేక తప్పించు కాలయాపన చేస్తున్నారని, ప్రజలకు 17 నెలలో ఒరుగపెట్టింది ఏమి లేదని పేర్కొన్నారు. ప్రజల దృష్టి మళ్ళించేందుకు కే సి ఆర్ కుటుంబం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక విమర్శలు చేస్తున్నారు కాంగ్రెస్ నాయకులు అధికారాన్ని అడ్డు పెట్టుకొని ధన సంపాదన కోసం పాకులాడుతున్నరని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనే ఆలోచన లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇప్పటికైన ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేక రుల



సమావేశం లో బి ఆర్ యస్వి రాష్ట్ర కార్యదర్శి సూరం పల్లి పర్శరాములు, పట్టణ మాజీ అధ్యక్షులు కన్నోజు రామ కృష్ణ, నాయకులు డికొండ ప్రవీణ్, మేకల వికాస్ యాదవ్, భూక్యా రాజు నాయక్ ,పాకాల శ్యామ్ అరవింద్ గౌడ్, వెర్ని నాయక్, తిరుపతి నాయక్' విజయ్ పాల్గొన్నారు

# రైలు బండి కాదు.. చదువుల బడి...

**నంగునూరు, జూన్ 15 (తెలంగాణ పత్రిక):**
చుక్ చుక్ రైలు వస్తుంది దూరం దూరం జరగండి
ఆగిన తరువాత ఎక్కండి జో జో పాపాయి ఏడవకు
లడ్డూ మిఠాయి తినిపిస్తా కమ్మని పాలు తాగిస్తా...

అంటూ బడికి వెళ్ళే పిల్లలు చుక్ బుక్ రైలు ఆట ఆడుకుంటారు. అటువంటిది రైలు బడికి వచ్చేస్తే ఎలా ఉంటుంది. ఇదిగో ఇలా ఉంటుంది. అదొక రైలు బడి. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఇది. ఈ పాఠశాల తరగతి గదులను రైలు బోగీలుగా మార్చారు. లోపలి గోడలను రంగుల బొమ్మలతో ఆకర్షణీయమైన పాఠాలుగా మార్చారు. తరగతి ప్రకృతి అందాలను పాఠాలుగా మార్చి చిన్నారులకు వైవిధ్యంగా విద్యను అందిస్తున్నారు. దీంతో బడి పేరెత్తితే గందరగోళం సృష్టించే పిల్లలు ఇప్పుడు బడికి వెళ్లేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన విధానంలో, ఆహ్లాదకర విధానంలో బోధన చేస్తున్నారు. ఈ పాఠశాలలో యూకేజీ తోపాటు ఒకటవ తరగతి నుండి అయిదవ తరగతి వరకు విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 90 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులు బండారు ప్రసాదరెడ్డి, ఎం.డి.రఫీక్, కల్లూరి నర్సింలు, విజయలక్ష్మి ఈ బడిలో పని చేస్తుండగా వీరికి తోడు మరో ఇద్దరు ప్రైవేట్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఉపాధ్యాయులు వినూత్న ఆలోచన చేశారు. దీంట్లో భాగంగానే తరగతి గదులను రైలు బోగీలుగా అలంకరించారు.

**రూ.50 వేలు వెచ్చించి**

పాఠశాలకు పురాతన భవనం ఉంది. మన ఊరు మనబడి పథకం కింద మూడు తరగతి గదులను నిర్మించారు. ఈ తరగతి గదులలో రెండింటిని గ్రౌండ్ ఫ్లోర్లో, వీటిపై ఒక గదిని మొదటి అంతస్తులో నిర్మించారు. కింద గ్రౌండ్ ఫ్లోర్లో నిర్మించిన రెండు గదులకు రైలు బోగీల మాదిరిగా రంగులు వేయించారు. దీంతో బయటి నుంచి చూసే వారికి రైలు వలె ఆకర్షణీయంగా కనిపిస్తూ కనువిందు చేస్తోంది. తరగతి గదిలో తెలుగు, ఇంగ్లీష్





భాషలకు సంబంధించిన అక్షరాలు, గుణింతాలు, గణితం లోని అంకె లు, సంఖ్యల ను ఆకర్షణీయమై న బొమ్మలతో అందంగా తీర్చిదిద్దారు. పూర్వ ప్రాథమిక విద్య కోసం మంజూరు చేసిన నిధుల నుంచి రూ.50 వేల వరకు వెచ్చించి అందంగా తీర్చిదిద్దారు. ఈ భవనాన్ని చూసి విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరిగింది. అన్ని పాఠశాలలో కన్న కూడా ఈ పాఠశాల విభిన్నంగా ఉందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ పాఠశాల బాగా నచ్చిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా 3161 ర్యాంక్ సాధించిన బీర్పూర్ సంజన



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 15. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా 3161 ర్యాంక్ సాధించిన కోటగిరి గ్రామానికి చెందిన బీర్పూర్ సంజన రాష్ట్ర బీసీ కేటగిరిలో 11 32వ ర్యాంక్ సాధించిందని కోటగిరి మాజీ సర్పంచ్ బీర్పూర్ గంగాధర్ పాత్రికేయులతో తెలిపారు. ఆయన మాట్లాడుతూ..... కోటగిరి గ్రామానికి చెందిన బీర్పూర్ మధుకర్ లావణ్య దంపతులకు కుమార్తె సంజన హైదరాబాదులోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిందన్నారు. ఆల్ ఇండియా నీట్ ఫలితాల్లో బీసీ కేటగిరిలో 1132వ ర్యాంక్ ర్యాంక్ సాధించినందుకు ఆమెకు మాజీ సర్పంచ్ బీర్పూర్ గంగాధర్ అభినందనలు తెలిపారు.

# జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు కష్టపడి ముందుకు సాగాలీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 15:కృషితో నాస్తి దుర్భిక్షం అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలనినిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య.., ఉద్బోదించారు.ఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ఆద్వర్యంలో పది, ఇంటర్మీడియట్ తరగతుల్లో అత్యుత్తమ ఫలితాలు సాదించిన తెలంగాణ లోని 11 జిల్లాల నుంచి వచ్చిన రెండు వందల మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆదివారం నిజామాబాదు నగరంలోని బస్వా గార్డెన్స్ లో పదివేల రూపాయల చొప్పున ఎమ్మెస్సార్ సహాయత చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికినిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్.,ముఖ్యాతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు కష్టపడి ముందుకు సాగితే ఫలితం దక్కుతుందన్నారు. ఆర్థిక స్థితిగతుల మీద కాకుండా కష్టపడి చదివినందున ఈ రోజు ఎమ్మెస్సార్ ట్రస్టు పదివేల రూపాయల చొప్పున అందజేసిన చెక్కులకు తాము అర్హులమయ్యామనే విషయాన్ని విద్యార్థులు గుర్తెరగాలని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.ఉన్నత విద్యాభ్యాసం కోసం పై తరగతులకు వెళ్తున్న విద్యార్థులుకొత్త పరిచయాలను తమ




ఉన్నతి కోసం వాడుకోవాలని సూచించారు. చెడు పరిచయాలకు దూరంంగా ఉండాలని, కొత్త పరిచయాల క్రమంలో మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దన్నారు. వ్యక్తిత్వ వికాసం కోసం కష్టపడాలని లినిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఎం.సాంబశివారెడ్డి, డైరెక్టర్లు ధనుష్ రెడ్డి,జి.రాజిరెడ్డి, డాక్టర్ అబ్బాపూర్ రవి,వడ్డె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం

నర్సంపేట జూన్ 15 (తెలంగాణపత్రిక) ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలో గల బ్రిలియంట్ గ్రామర్ స్కూల్లో ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం నకు చెందిన రాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో ఖమ్మం మాక్స్ కేర్ ఆస్పత్రికి చెందిన వైద్యులు సుమారు 250 మందికి ఉచితంగా కంటి పరీక్షలు, గుండె పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల డైరెక్టర్లు, షేక్ సబిహా సుల్తానా యూసుబ్ అలీ, షేక్ చాంద్ పాషా, షేక్ ఫాతిమా రజాక్, పాఠశాల సిబ్బంది సుబ్బారావు, రాజు, రాము, ఉమా, స్వరూప, పావని తదితరులు పాల్గొన్నారు.



# కొడిమ్యాల అంబేద్కర్ సంఘం సభ్యుల పోచమ్మ తల్లి బోనాల పండుగ





కొడిమ్యాల జూన్ 15.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లి బోనాలతో మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఒక్కపొద్దు ఉంటూ పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు ఈ పోచమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో హాజరై మాదిగ కుల బంధవులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు సమర్పించి అమ్మవారి దయ వల్ల అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు మంచిగా పండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని పచ్చని పంట పొలాలతో విలసిల్లాలని పోచమ్మ తల్లికి బోనాలను సమర్పిస్తూ కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సభ్యులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 16,460 కేసుల పరిష్కారం

**- కోర్టు కానిస్టేబుల్ లకు అభినందనలు వెల్లువ**
**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 15:జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ , కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 706,డ్రంక్ అండ్ డ్రైవ్ , ఎం వి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 4695,ఈ పెట్టి కేసులు 11026.సైబర్ క్రైమ్ కేసులు33 జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్




అదాలత్ లో 16,460 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# బహుమతి ప్రధానం చేసిన వొడితల ప్రణబ్ బాబు..

వీణవంక ప్రతినిధి,జూన్ 15( తెలంగాణ పత్రిక). వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ 18 జట్ల మధ్య జరుగగా ఫైనల్ మ్యాచ్ కొరపల్లి బేతిగల్ మధ్య జరగగా కొరపల్లి జట్టు విన్నర్ గా నిలిచింది రన్నారు గా బేతిగల్ జట్టు వచ్చింది.విన్నర్ కు 12000,రన్నారు కు 6000ప్రైజ్ మనీ మసాడి చొక్కా రావు అందించడం జరిగింది.బహుమతి లను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అందివ్వడం జరిగింది అనంతరం బేతిగల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి మంజూరు పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మసాడి చొక్కా రావు, గ్రామ అధ్యక్షులు మడ్డి అనిల్,డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, దీక్షిత్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, చొప్పరి రాజయ్య, రాకేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# పత్తికుంటపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట జూన్ 15 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లె గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.డప్పు చప్పులతో ప్రతి గడప నుంచి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని శివసత్తులు నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో , జుట్టు శేఖర్, వినోద్, మహేందర్, రమేష్, మధు, భాస్కర్, నవీన్, లక్ష్మణ్,సురేష్,నరేష్ లు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# పోచమ్మకు తిరుగు బోనం.. అమ్మవారికి వెండి కిరీటం అందజేసిన కార్తిక సత్యం..

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 15) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి నూతన ఆలయంలో ఆదివారం తిరుగు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేముల కార్తిక డాక్టర్ సత్యం దంపతులు వెండి కిరీటం అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అన్నప్రసాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# డాక్టరేట్ అవార్డు గ్రహీత ఎంఏ హకీమ్ కు ఘన సన్మానం

పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 15. పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త ఎంఏ హకీమ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి స్వగ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మండలంలోని సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తించి ఫ్రెండ్షిప్ మినిస్టరిస్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో డాక్టరేట్ గ్లోబల్ ఐకన్ ఎక్సెలెన్స్ 2025 సంవత్సరం అవార్డును హకీంకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్రెండ్షిప్ మినిస్టర్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విల్సన్ హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎజాజ్ ఖాన్ షేరు మాజీ ఎంపీటీసీ సలీం రాములు కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ మైనార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

తుర్కపల్లి, జూన్ 15 (తెలంగాణ పత్రిక) రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి జిల్లా నాయకుడు డొంకన రాజు గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు



42% రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎలా 15 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారని అన్నారు.బీసీల రిజర్వేషన్లు కోసం కలిసికట్టుగా కొట్లాడి 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలకు అతీతంగా ఏకమై పోరాడుదామని అన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ : జూన్ 15 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కళా ప్రపూర్ణ,పద్మ విభూషణ్, డాక్టర్. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరిగే సామాజిక సేవ కార్యక్రమాల బ్రోచర్లను ఆదివారం చిరంజీవి యువత సూర్యపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ చిరంజీవి అభిమానులు సామాజిక సేవలో విరివిగా పాల్గొనాలని రక్తదానం నేతదానం లాంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ మాట్లాడుతూ రక్తం అవసరమైన నిరుపేద రోగులకు చిరంజీవి అభిమాన సంఘ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుటలో కూడా భాగస్వాములు అవుతున్నారని, పలు సామాజిక, సంక్షేమ కార్యక్రమంలో ముందుంటారని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత నాయకులు ఓరుగంటి పాండు, అబ్బీమల్ల. రవి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిమ్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

మునగాల - ప్రతినిధి, జూన్ 15, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలో జిమ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మునగాల కి చెందిన సామాజిక ఉద్యమ కారుడు గంధం సైదులు బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి హైద్రాబాద్ లో వినతిపత్రం అందించారు. ఆదివారం సైదులు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సానుకూలంగా స్పందించి తన నిధులు నుంచి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# లంబాడిపల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నిక




**- పాధ్యక్షులుగా అనుమడ్ల కనకారెడ్డి,నల్లాల రాజిరెడ్డి..**
**- కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డిలు ఎన్నిక..**

చిగురుమామిడి,జూన్ 15(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులుగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు.ఆదివారం జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా అనుమండ్ల కనకరెడ్డి,నల్లాల రాజిరెడ్డి,కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా నాగేల్లి రాజిరెడ్డి డైరెక్టర్లుగా శ్యామకూర సంపత్ రెడ్డి,శ్యామకూర మోహనరెడ్డి,కాటం శ్రీనివాస్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామఅధ్యక్షులు పింగిలి సంపత్ రెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు రుణపడి ఉంటామని,ఐకమత్యంతో సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాంతాల మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంది రాజిరెడ్డి,మాజీ అధ్యక్షులు నల్లాల మధుసూదన్ రెడ్డి,మోరపల్లి సంపత్ రెడ్డి,రాజిరెడ్డి,కాట శ్రీనివాస్ రెడ్డి, అనుమల శ్రీకాంత్ రెడ్డి, జంగా రమణారెడ్డి,ఇంద్రసేనారెడ్డి,పింగిలి రాంరెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,బంగాళా రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో తోడు.. బీఆర్ఎస్ నేతల పరామర్శ, ఆర్థిక సహాయం



**- లింగందన గ్రామంలో బాలమ్మ మృతి %-% కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**

షాద్ నగర్, జూన్ 15 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి):లింగందన గ్రామానికి చెందిన బాలమ్మ (చిన్ని వరస), అనారోగ్యంతో శనివారం ఉదయం (14 జూన్ 2025) మృతి చెందింది. ఆమె బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరే బీమయ్యకు సమీప బంధువు. ఈ వార్త తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు తక్షణమే మృతుల కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. దీంతో పాటు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ రూ.5,000, లింగందన బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బండేల తిరుపతి రెడ్డి రూ.2,000 అందజేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "ప్రజల్లోని బాధను గుర్తించి తోడుగా నిలవడమే నిజమైన ప్రజా సేవ. పార్టీ విలువలకి అనుగుణంగా మేము స్పందించాము. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయంగా నిలబడతాం" అని పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుబ్బ సుదర్శన్ గుప్తా, చిన్న రామస్వామి, కనుగుల భాస్కర్, కృష్ణయ్య, జంగయ్య, కానుగుల శ్రీనివాస్, నాగిల్ల అజయ్, నాగిల్ల బాలయ్య, నెల్లికంటి ఇస్తారి, నాగిల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రేణుక మాత గౌడ సంఘం అధ్యక్షులుగా బత్తిని ఎల్లగౌడ్ నియామకం



వేములవాడ, జూన్, 15, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా బత్తిని ఎల్ల గౌడ్, ప్రధాన కార్యదర్శి గా వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా భైరగొని మల్లేశం గౌడ్, కోశాధికారి గా విక్కుర్తి అంజయ్య గౌడ్, సార నర్సయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులుగా పొన్నం రవిచంద్ర గౌడ్, పులి రాజు గౌడ్ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బాలసాని తిరుపతి గౌడ్, పులి రాంగోపాల్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్ల మోడీ పాలన అమృత పాలన.....

**- వీణవంక బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్**

వీణవంక ప్రతినిధి, జూన్ 15( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలో వీణవంక బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల సంకల్ప సభకు అధిక సంఖ్యలో విచ్చేసిన కరీంనగర్ రూరల్ బిజెపి మండల నాయకులు, కార్యకర్తలుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరివేద మైపాల్ రెడ్డి మాట్లాడుతూ...2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. . భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు అన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,



ఆదిరెడ్డి, మడుగురు సమ్మిరెడ్డి, దసారపు ప్రభాకర్, లింగారెడ్డి, ఎంగంటి శ్రీనివాస్, ఉడుతా కుమార్, కొమ్మిడి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, రాయిశెట్టి కుమారు, అమృత ప్రభాకరు, బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి నాగరాజు హొటల్ శ్రీనివాస్ సంతోష్ రాకేష్, యాదగిరి, అజయ్ ఓదెలు, రమణారెడ్డి, కుమార్,సదానందం, బూత్ అధ్యక్షులు నాయకులు తదితరులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# 24 గంటల్లో దోపిడి కేసును ఛేదించి, ముఠా ముఖ్య సభ్యుని అరెస్టు

**- గంజాయి మత్తుకు బానిసై నేరాలకు పాల్పడుతున్న వ్యక్తి.**
**-దోపిడి కి పాల్పడిన ఒక కత్తి, ఒక సెల్ ఫోన్, గంజాయి పరికరం, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం**
**- ఆదిలాబాద్ టూ టౌన్ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు**




తెలంగాణ పత్రిక-బోథ్ ఎడిబి ఆర్సీ-జూన్ 15 :-ఆదిలాబాద్ పట్టణంలోని చిలుకూరి లక్ష్మీ నగర్ కు చెందిన నిందితుడు షేక్ సమీర్ తండ్రి షేక్ హసన్ ఈ వారమే ఒక సంవత్సరం జైలు శిక్ష తర్వాత నిజామాబాద్ జైలు నుండి విడుదలై, గంజాయి కి బానిసై శనివారం ఉదయం రెండు గంటల సమయంలో స్థానిక చౌడేశ్వరి మాత ఆలయంలో ముఠా సభ్యులైన క్రాంతి నగర్ కు చెందిన షేక్ అయాన్ అలాగే మహారాష్ట్ర కు చెందిన రాహుల్ అనే ముగ్గురు కలిసి ఆలయంలో వాచ్మెన్ వద్ద కత్తి చూపించి అతని వద్ద ?3,000 నగదు చౌడేశ్వరి ఆలయం లోపల బీరువాలో గల మూడు గ్రాముల ముక్కుపుడకను దొంగలించుకుని పోయాడని ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ సిహెచ్ కరుణాకర్ రావు తెలియజేశారు. ఈ ముఠా సభ్యులలో కీలకంగా వ్యవహరిస్తున్న షేక్ సమీర్ చౌడేశ్వరి మాత ఆలయంలో దొంగతనం దోపిడీకి పాల్పడిన తర్వాత ఆదివారం రోజు ఒంటరిగా వడ్డెర కాలనీలో దొంగతనానికి ప్రయత్నించాడు, యజమానులు చప్పుడు కావడంతో ఇంటి లోపలి లైట్లు వేయగా వారిని నెట్టివేసి పారిపోయినాడు అని తెలిపారు. ఇతను గంజాయి సేవిస్తూ దోపిడీలకు దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఇతనిపై గంజాయి టెస్ట్ నిర్వహించగా, గంజాయి తాగినట్టు ధ్రువీకరణ కావడంతో అతనిపై గంజాయి కేసు కూడా నమోదు చేసినట్టు తెలిపారు. ముఠా సభ్యులలో మిగిలిన ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుడు హెూమయ ఫిర్యాదుతో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా ఈరోజు ఉదయం రైల్వే స్టేషన్ నందు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను షేక్ సమీర్ గా తేలడంతో, అతను అన్ని నేరాలు చేసినట్టు ఒప్పుకున్నారు అని తెలిపారు. ఇతని వద్దనుండి ఒక చిన్న కత్తి, గంజాయి తాగే పరికరం, వెయ్యి రూపాయల నగదు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జైలను శిక్ష అనుభవించి విడుదలైన మూడు రోజుల వివదిలోని తిరిగి నేరాలకు పాల్పడుతూ ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా ముఖ్యంగా ఆలయాలలో దొంగతనాలను నిర్వహిస్తూ నేరాలకు పాల్పడుతున్న నిందితుడు అని తెలిపారు. మిగిలిన ముఠా సభ్యులను అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాన్నకు ప్రేమతో మద్దిశెట్టి....

**- నాన్నకు ప్రేమతో మద్దిశెట్టి....ఫాదర్స్ డే సందర్భంగా తన తండ్రికి ఇచ్చిన మాట కోసం దేశ రాజకీయాలలో కీలక నేతగా ఎదిగిన మద్దిశెట్టి బ్రదర్స్**

సత్తుపల్లి జూన్ 15(తెలంగాణ పత్రిక)మద్దిశెట్టి ఎర్రప్ప కుటుంబం దాదాపుగా 50 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల మారుమూల గ్రామంలో మొదలైన రాజకీయ ప్రస్థానం. ఆయన మనవడు మద్దిశెట్టి సామేలుదాకా నిర్విరామంగా కొనసాగిందంటే మద్దిశెట్టి కుటుంబానికి ప్రజలను విడదీయలేని విధంగా ఎర్రప్ప కుటుంబం ప్రజలకు సేవలు అందించింది. మద్దిశెట్టి కోటయ్య అంకాలమ్మ దంపతులు వృత్తిరీత్యా పూసల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. వారికి నలుగురు కొడుకులు అహర్నిశలు కష్టపడి నలుగురు కొడుకుల కోసం ఊరు ఊరు తిరిగి పూసలు కాటుక గాజులు రూబిన్లు అంటూ గ్రామాలలో రోడ్డు లేని రోజుల్లో కాలిబాటన పూసలు బుట్ట నెత్తిన పెట్టుకొని సంపాదించిన దాంట్లో తమ పిల్లలను దేశ రాజకీయాలో కీలక నేతగా మార్చిన ఆ తండ్రి మద్దిశెట్టి కోటయ్య అంకాలమ్మ దంపుతుల కుమారుల విజయ పరంపర 40 సంవత్సరాలుగా రాజకీయాలలో మద్దిశెట్టి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రజల పక్షాన నిలబడేలా చేసింది. మద్దిశెట్టి కోటయ్య సుమారు 30 సంవత్సరాల క్రితం నీళ్ల కోసం దెబ్బలు తిన్నాడని ఆయన కుమారుడు మద్దిశెట్టి సామేలు ఏదో ఒక రోజు తమ ఊరిని శాసిస్తానని పంతం పట్టి నేడు దేశ రాజకీయాలలో కీలక నేతగా ఎన్సీపీ ఎన్డీఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిగా ఎదిగారంటే మద్దిశెట్టి కోటయ్య అంకాలమ్మ దంపతులు ఎదుర్కొన్న సవాళ్లు చేసిన త్యాగాలు వారి కుటుంబాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చింది. మద్దిశెట్టి బ్రదర్స్ అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారంటూ ఉండరు మద్దిశెట్టి సత్యప్రసాద్ దమ్మపేట కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి కోటయ్య పెద్ద కుమారుడు, మద్దిశెట్టి సామేలు రెండవ కుమారుడు ఎన్సిపి ఎన్డిఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్, మద్దిశెట్టి అజయ్ బాబు కాంగ్రెస్ పార్టీ స్టేట్ సమన్వయ కమిటీ కో కన్వీనర్, మద్దిశెట్టి సురేష్ సత్తుపల్లి భద్రాద్రి బ్యాంక్ క్యాషియర్, రాష్ట్ర రాజకీయాలలో మద్దిశెట్టి బ్రదర్స్ కు ప్రత్యేక స్థానం ఉంది, ఫాదర్స్ డే సందర్భంగా మద్దిశెట్టి కోటయ్యకు శాలువా కప్పి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన మద్దిశెట్టి బ్రదర్స్ విజయ పరంపర ప్రత్యేక కథనం తండ్రి కోసం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మారుమూల గ్రామంలో పుట్టి దేశ రాజకీయాలలో కీలక నేతగా మారిన మద్దిశెట్టి సామేలు కుటుంబ నేపథ్యం ప్రేమ అభిమానాలకు పెట్టింది పేరు మానవత్వం ఉన్న మద్దిశెట్టి బ్రదర్స్ చిన్న వయసులోనే ప్రజాసేవలోకి అడుగుపెట్టి తెలుగు రాష్ట్ర రాజకీయాలలో గేమ్ చేంజర్ గా



కాబోతున్న మద్దిశెట్టి బ్రదర్స్ ప్రజాసేవే ఊపిరిగా ప్రజల కోసం ఎన్నో పదవులను త్యాగం చేసి జాతీయ నాయకుల సూచన మేరకు ఎన్సిపి ఎన్డిఏ మహాకూటమి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బాధ్యతను భుజానికి ఎత్తుకొని తన తండ్రికి ఇచ్చిన మాట కోసం దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మద్దిశెట్టి బ్రదర్స్ తన తండ్రి కోటయ్యకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మద్దిశెట్టి బ్రదర్స్ మాట్లాడుతూ ప్రతి కొడుకు ఒకరోజు తండ్రి అవుతాడని ఆ తండ్రి కళ్ళల్లో సంతోషం చూడడానికి ప్రతి కొడుకు పట్టుదలతో తండ్రి ఆశయాలను నిజం చేయాలని ఆకాంక్షిస్తూ తండ్రులందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపయోగంగా మారిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్...

**- నిరుపయోగంగా మారిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్...బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 15,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ పలు రహదారిలో పాదచారుల భద్రతకు నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క లోపాల సమస్యలను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ సిటీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిరుపయోగంగా మారుతున్నాయి అన్ని అన్నారు.కొన్ని ప్రాంతాల్లో లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు లేకపోవటం, కొన్నింటిలో ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా.. అవి పనిచేయకపోవడం సిగ్గుచేటు అన్ని అన్నారు. కొన్నిచోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు బస్టాండ్లకి దూరంగా ఉండటం, కొన్నింటిని తాగుబోతులు,భిక్షాటనలకు అడ్డాగా మార్చుకోవడంతో వాటి మీదుగా వెళ్లేందుకు జనాలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని చోట్ల మెట్లు సరిగ్గా లేక కిందపడతామేమోనని భయంతో వెళ్లేందుకు జనం జంకుతున్నారు అన్ని అన్నారు.ప్రస్తుతం సిటీలో 20కి మించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉన్నప్పటికీ.ఈ ఉన్న కొన్నింటిని కూడా సరిగా మెయింటెయిన్ చైయకపోవడం చాలా బాధాకరం అన్ని అన్నారు.ఇది జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్మమా అన్ని అన్నారు.కొన్ని చోట్ల ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా అవి పని చైయకపోవడంతో మెట్లు ఎక్కి దిగేందుకు జనం ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు.దీంతో రోడ్డుపై వెహికల్స్ రద్దీ ఎక్కువగా ఉన్నా రిస్క్ చేసి మరీ రోడ్డు దాటే పరిస్థితి ఏర్పడింది.ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్వహణ చాలా దారుణంగా ఉంది.అలాగే ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్ని పాదచారులు చెబుతున్నారు అన్ని అన్నారు. ఇకనైనా జీహెచ్ఎంసి అధికారులు, ప్రభుత్వం మేలుకొని ఈ యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా పనిచైయండి అన్ని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్, రంజిత్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు,







## జిమ్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి



మునగాల - ప్రతినిధి, జూన్ 15, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలో జిమ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మునగాల కి చెందిన సామాజిక ఉద్యమ కారుడు గంధం సైదులు బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి హైద్రాబాద్ లో వినతిపత్రం అందించారు. ఆదివారం సైదులు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సానుకూలంగా స్పందించి తన నిధులు నుంచి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## విమాన ప్రమాద మృతుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు మరియు ఘన నివాళి




కోదాడ : జూన్ 15 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కోదాడ పట్టణంలోని నయా నగర్ గల బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఆరాధనలో పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ఫ్లైట్ యాక్సిడెంట్ మృతులకు ఘన నివాళులర్పించారు దేవుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని వారి కుటుంబాలకు ఆదరణ ఓదార్పు దయచేయాలని ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు. ఇటువంటి ప్రమాదాలు పునరావత్వం కాకుండా ఉండాలని దేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ ఉపాధ్యక్షులు జగ్గు నాయక్, భాగ్యశ్రీ, శార విజయానంద్, మోజస్, పోయిల సైదులు, రాంబాబు, గురునాథ్, నాగరాజు, రామకృష్ణ, ద్రాక్ష పల్లి, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మృతులు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేత....



**- అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు**

పరకాల నియోజకవర్గం జూన్ 15 (తెలంగాణపత్రిక) గీసుకొండ గ్రామానికి చెందిన మేకల మాణిక్యం,చిన లాచమ్మ, మేకల నరసమ్మ,తాటికొండ బ్రాహ్మ చారి గురు స్వామి లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ప్రజా సేవకులు, పేదల పెన్నిధి అల్లం బాలకిషోర్ రెడ్డి ఒక్కొక్కరికి 5,000 చొప్పున మొత్తం 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ దౌడు బాబు మాజీ సర్పంచ్ కోల కుమార స్వామీ దొణికెల రాములు మేకల యాకుబ్ పొగాకు భిక్షపతి, దౌడు సునీల్, రామా కుమారా స్వామి బండారు నరేందర్,సత్తిబాబు, తాటికొండ నాగభూషణం తాటికొండ సత్తిబాబు, కురిమిల్ల వేణు, కర్ణ కంటి సత్యం, శంకర్, ఇనుముల ప్రభాకర్ ,దౌడు రాజేష్ , ఎండి షరీఫ్ ,కోట ఐలయ్య ,దౌడు రాజు ,కంకణాల మల్లేశం, మేకల సుమన్ ,దౌడు రాంబాబు , దౌడు అజయ్ ,ఖలీల్ ,దౌడు దేవేందర్ ,జనార్దన్, చినగారి జేమ్స్ ,దౌడు రవి, దౌడు,కుమార్, మేకల అజయ్ ,మేకల సునీల్ ,మేకల రాజు, రాజేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా సైబర్ క్రైమ్ రీఫండ్ నందు జిల్లాకు ఐదవ స్థానం...

**- జాతీయ మెగా లోక్-అదాలత్ లో 4287 కేసులలో రాజీ..**

**- సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన 1.43 కోట్ల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు అందజేత..**

**- జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్**

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 15 గత నెల రోజుల నుండి నిన్న తేది: 14.06.2025 వరకు జరిగిన జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి మరియు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 502 - ఐ.పి.సి., 206 - సైబర్ క్రైమ్, ఇ-పెట్టి -300, డిడి కేసులు - 1279 మొత్తం = 4287 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా సైబర్ క్రైమ్ రీఫండ్ నందు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ఐదవ స్థానం, కమిషనరేట్లు మినహా జిల్లాతో పోలిస్తే సంగారెడ్డి జిల్లాకు మొదటి స్థానం రావడం జరిగిందన్నారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా ఉంచడంలో కృషి చేసిన అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ముఖ్యంగా సైబర్ బాధితులకు సత్వర న్యాయం చేయాలని, %ఝాజూదీ ళి%తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో%ఠి% డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఐపిఎస్. గారి ఆద్వర్యంలో ప్రతి జిల్లాలో %ఱ4జ% ని ఏర్పాటు చేసి డియస్పి స్థాయి అధికారులచే పర్యాయవేక్షించడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సైబర్ నేరాలలో ఈ జాతీయ మెగా లోక్-అదాలత్ నందు 206 సైబర్ క్రైమ్ కేసులలో 1 కోటి, 43 లక్షల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గురి



అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, %చీజ=ూ% పోర్టల్ నందు లాగిన్ అయి దరఖాస్తు చేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, %ఱ4జ%- ఇన్స్పెక్టర్ రవి, ఐటి ఇన్స్పెక్టర్ కిరణ్, ఎస్ఐ సత్యనారాయణ, అధికారులను, కోర్ట్ డ్యూటీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# గొప్ప మానవతవాదిని కోల్పోవడం దురదృష్టకరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట జూన్ 15 (తెలంగాణపత్రిక) దాత ,ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డమోహన్ రావు మరణం పట్ల చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను ...తను పుట్టి పెరిగిన నర్సంపేట ప్రాంత అభివృద్ధికోసం సేవా కార్యక్రమాల కోసం తన దాతృత్వాన్ని చాటుకున్న గొప్ప మానవతావాది.తన స్వగ్రామం చెన్నా రావుపేట మండలంలో ని లింగగిరి గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయాన్ని పునర్నిర్మించి,గుట్టా చుట్టూ భక్తుల కోసం అనేక మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడమైనది పేదల వివాహానికై కళ్యాణ మండపం నిర్మించారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించారు.రాష్ట్రంలోని మొదటిసారిగా కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమానికి మొదటి దాతగా లింగగిరి గ్రామంలో చెరువులను అభివృద్ధి చేశారు...నర్సంపేట పట్టణంలోని జిల్లా హాస్పిటల్ మెడికల్ కళాశాల నిర్మాణానికి దాతగా 20 ఎకరాల స్థలాన్ని అందించి పేద ప్రజల వైద్యం కోసం తన మానవతా హృదయాన్ని చాటారు,మాదన్నపేట కట్టపైన శివాలయాన్ని పునర్మించి తన దైవభక్తిని చాటుకున్నారు.మాదన్నపేట గ్రామాన్ని దత్తతగా తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు..నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి నా ప్రతి ఆలోచనలలో భాగమై విద్య, వైద్యం దైవ కార్యక్రమాలలో తన దాతృత్వాన్ని చాటుకొని నియోజకవర్గ అభివృద్ధికి గొప్ప సహాయ సహకారాలు అందించిన మానవతవాదిని కోల్పోవడం దురదృష్టకరం, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను...దొడ్డ మోహన్ రావు అంత్యక్రియలు ఆదివారం రోజు ఉదయం 12:00 గంటలకు హైదరాబాదులోని ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో జరుగుతాయి..పెద్ది సుదర్శన్ రెడ్డిమాజీ శాసనసభ్యులు నర్సంపేట నియోజకవర్గం



దాత, ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు గారు ఇక లేరు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు తగదు.

**- ఉమ్మడి నల్గొండ జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమం కారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ**

కోదాడ : జూన్ 15 ( తెలంగాణ పత్రిక ప్రతినిది)మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదనిఉమ్మడి నల్గొండ జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ అన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై మీడియా సమావేశంలో మాట్లాడిన హరీష్ రావు తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడకుండా ఇష్టం వచ్చినట్లుగా మంత్రి ఉత్తమ్ పై మాట్లాడడం సరికాదన్నారు. ఇదే విషయమై ఆదివారం హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించారు.తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడాలకు ఆద్యం పోసింది గత ప్రభుత్వంలోని మీ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ కారకుడున్నారు. ఆయన చేసిన కుట్రలు కుతంత్రాలు చీకటి ఒప్పందాలతోనే తెలంగాణ సాగునీటి రంగానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని ఇదే విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం ఆరోపించినట్లుగా గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ భాయ్ భాయ్ అంటూ కృష్ణ నది జలవిషయంలో లోపాయి కారు ఒప్పందలతో తీవ్ర అన్యాయం చేశారంటూ.ఇదే విషయమే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావిస్తే ఓర్వలేక ఆయనపై ఆరోపణలు అర్థహితమైన మాటల దాడికి దిగుతున్నారని ఇది మీ స్థాయికి తగ్గట్టుగా లేదన్నారు. ఏపీ జలదోపిడికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంటే రాష్ట్రానికి జరుగుతున్న నష్టం పై విపక్ష పార్టీలైన బిజెపి టిఆర్ఎస్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.తక్షణమే మీ వాక్యాలను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన



డిమాండ్ చేశారు.

# భట్టి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన భాగం






**- భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.**

కల్లూరు జూన్ 15 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు ఏర్పాటు చేసిన బట్టి బర్తడే కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. ముందుగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల నడుమ భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టీ మంత్రివర్యులు బట్టి విక్రమార్క కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాట్లాడుతూ.. రాజకీయాలు కొందరికి యాదృచ్ఛిక పరిణామం, ఇంకొందరికి అనువంశికంగా సంక్రమిస్తాయి, మరికొందరికి అదొక వ్యాపారం, ఇంకొందరికి అవసరం, వర్తమాన రాజకీయాలలో ఉన్న విలువలు, సంక్షోభాలు ఆకళింపు చేసుకొని అన్నీ బేరీజు వేసుకుని వస్తారు, కానీ రాజకీయాలలో తనదైన మార్క్ చూపించడమే లక్ష్యంగా తమ విద్వత్తుతో, వివేచనతో, ఏటికి ఎదురీదే వాళ్ళు కొందరే ఉంటారు. అతడే మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆలోచనలతో, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు వారి నాయకత్వం మరింత ప్రగతి శీల మార్గంలో సాగాలని ఆకాంక్షిస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ రంగ భాగం ప్రభాకర్ చౌదరి, పెద్ద బోయిన శ్రీను, జిల్లెల్ల కృష్ణారెడ్డి ఫోటో అర్జున్ రావు నోటి కృష్ణారెడ్డి, తురాబలి, శివకుమార్ నాయక్, మట్టా రామకృష్ణ ఖమ్మంపాటి వీరస్వామి, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, ఎనుముల రాము, దినకర్, కరుణాకర్, నల్లగట్ల పుల్లయ్య, రాజబోయిన శ్రీనివాసరావు, పంతులు, చందు, నాగిరెడ్డి, రమేష్, పాపారావు, మంచాల మాధవరావు, జంగం నరసింహారావు, బంక కుటుంబరావు, భాస్కర్ రెడ్డి, దామాల సురేష్ తదితరులు హాజరయ్యారు.

# నేడు జిల్లాలో 47 రైతు వేదికల్లో
# వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు



కామారెడ్డి, జూన్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని 47 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 25 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ అందుబాటులో ఉందని, తాజాగా మంజూరైన వాటితో మొత్తం 72 రైతు వేదికల్లో అందుబాటులోకి వచ్చిందన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభిస్తారని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# విమాన ప్రమాద మృతుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు మరియు ఘన నివాళి...

కోదాడ : జూన్ 15 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కోదాడ పట్టణంలోని నయా నగర్ గల బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఆరాధనలో పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ఫ్లైట్ యాక్సిడెంట్ మృతులకు ఘన నివాళులర్పించారు దేవుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని వారి కుటుంబాలకు ఆదరణ ఓదార్పు దయచేయాలని ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు. ఇటువంటి ప్రమాదాలు పునరావత్వం కాకుండా ఉండాలని దేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ ఉపాధ్యక్షులు జగ్గు నాయక్, భాగ్యశ్రీ, శార విజయానంద్, మోజస్, పోయిల సైదులు, రాంబాబు, గురునాథ్, నాగరాజు, రామకృష్ణ, ద్రాక్ష పల్లి, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.




# వాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరి

**- ఎస్ఐ టీవీఆర్ సూరి**

మంగపేట,జూన్,15 (తెలంగాణ పత్రిక)మంగపేట మండలం ప్రజలకు పోలీసువారి విజ్ఞప్తి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి మనం చేస్తున్న చిన్న చిన్న పొరపాట్లు మన ప్రాణానికి ముప్పుగా మారుతాయి దానిలో ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం కావున ప్రజల విధిగా హెల్మెట్ ధరించి వాహన చట్టాలను గౌరవిస్తూ ప్రయాణం సాగించాలని కోరుతున్నాంమంగపేట పోలీస్ పరిధిలో కధారథలో 70 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ములుగు మెజిస్ట్రేట్ ఫైన్ వేశారు పదిమందికి మూడు రోజులు జైలు శిక్ష విధించారు కావున అందరూ హెల్మెట్ ధరిస్తూ మందు తాగి వాహనాలు నడపరాదని పోలీసుల




తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.

# బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**- ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి**

**- ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ నాయక్**




కామారెడ్డి, జూన్ 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20%పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ నాయక్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల 200 వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని, వెంటనే ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజి ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని జబ్బర్ నాయక్ డిమాండ్ చేశారు

# దమ్మన్నపేట పాలకేంద్రం అధ్యక్షులు గా వెంకట్ రెడ్డి ఎన్నిక



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని పాలకేంద్రంలో జరిగిన ఎన్నికలలో అరుట్ల వెంకటరెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డైరెక్టర్లు గా అరుట్ల రాజిరెడ్డి, ఆరుట్ల గంగారెడ్డి, నెవురి తిరుపతిరెడ్డి, వంగ నారాయణరెడ్డి, వంగ పుల్లమ్మ రాజు రెడ్డి, పోచంపల్లి రాజు, భూమక్క పద్మా రెడ్డి, కొత్తపల్లి వెంకట్ రెడ్డి, కొత్తపల్లి కిష్టరెడ్డి, ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన కమిటీకి దమన్నపేట మాజీ ఉప సర్పంచ్ అరుట్ల అంజిరెడ్డి తోపాటు గ్రామ పాడి రైతులు శుభాకాంక్షలు తెలిపారు

# రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క లక్ష 2వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు





**- ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు**

**- రాష్ట్ర ఆయిల్ ఫామ్ డైరెక్టర్ వైయస్ రంగనాయకులు**

వెల్దుర్తిమండలం, జూన్, 15 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క లక్ష 2వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభం చేకూరుతుందని రాష్ట్ర ఆయిల్ ఫామ్ డైరెక్టర్ వైయస్ రంగనాయకులు అన్నారు. వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామంలోని సత్యనారాయణ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ సాగును ఆయన పరిశీలించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ తోటలకు ప్రోత్సాహకాలు అందిస్తున్న నేపథ్యంలో రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక్కసారి పంట వేస్తే 40 సంవత్సరాల వరకు సాగు చేసుకోవచ్చని, అంతర్ పంటలతో కూడా రైతుకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. రైతుకు దగ్గర ఆయిల్ ఫామ్ సాగు చేస్తే నెలకు పదివేల ఆదాయం వస్తుందని తెలిపారు. దొంగలు, అడవి జంతువులు కోతుల బెడద ఉండదని, రైతులు నేరుగా పంటను ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి అమ్ముకోవచ్చని, రైతుల ఖాతాలో నేరుగా డబ్బులు పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ కృష్ణారావు, డిప్యూటీ మేజర్ అశోక్ కుమార్, రైతులు జయరాములు పాల్గొన్నారు

# మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు మేముంటాలతో సన్మాన కార్యక్రమం





పరకాల నియోజకవర్గం జూన్ 15 (తెలంగాణపత్రిక) ప్రతిభ పురస్కార్ అవార్డ్స్ - 20214-20025 ప్రముఖ వ్యాపారవేత్త రావిపాటి వెంకటేశ్వర్రావుఈ రోజు ది 15-6- 25న సంగెం గ్రామం పద్మశాలి భవనంలో ఉదయం 11 గంటలకు ఇటీవల ఉద్యోగం పొందిన ఉద్యోగులకు 24-25 విద్యా సంవత్సరంల్లో. పదవతరగతి, ఇంటర్మీడియేట్ లలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం పులిరాజశేఖర్, ఆధ్వర్యంలో మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో కందకట్ల నరహరి, అధ్యక్షత వహించడం జరిగినది. ౹ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త రావిపాటి వెంకటేశ్వరరావు హజరై అన్నీ రంగాలలోని చదువుకొని విద్యార్థులు గొప్ప గొప్ప స్థాయిలో పదవులలో హెూదాలలో సాధించాలన్నారు ఈ సందర్భంగా అన్నారు. ప్రతివ్యక్తిలో ఏదోక ప్రతిభ ఉంటుంది అ ప్రతిభకు మెరుగులు దిద్దితే యువతియవకులు భవిష్యత్తుతో ఎదగాలని హాజరైన సుమారు 200మంది విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి వ్యాపార వేత్త వెంకటేశ్వరరావు ప్రసంగించరు. అలాగే ఇంటర్మీడియట్ అధిక మార్కులు సాధించిన ఇక్షావార్, పదవ తరగతి గుండు కార్తీకదుర్గ నగదు పురస్కారం అదేవిధంగా 150 మంది వివిధ రంగాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి ప్రతిభ పురస్కార్ అవార్డు,మేమోటో, శాలువాలతో బొకేలతో,మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ వరంగల్ ప్రశంస పత్రాలతో ప్రతిభ పురస్కార్ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ కందకట్ల కళావతి నరహరి,ఎస్సై నరేష్, ప్రొపెసర్ . శ్రీనివాస్,తాసిశీల్దార్ తోట రవిందర్,కాసం.చంద్రరెడ్డి,సైకాలజిస్ట్ బొజ్జ. సురేశ్, చిందం.లింగమూర్తి, రౌతు కోటేశ్వర్, రౌతు శ్రీనివాస్, మునుకుంట్ల.రాజు. మెట్టుపల్లి.రమేష్ మేడిశెట్టి చందర్ రావు,రౌతు.కోటేశ్వర్, మునుకుంట్ల మధు, మునుకుంట్ల కోటేశ్వర్,మాజీ యంపిటిసి యం, మల్లయ్య, మెట్టుపల్లి కొమురయ్య, చిలువేరు శ్రీనివాసులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు, గురువులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు మేముంటాలతో సన్మాన కార్యక్రమం



పరకాల నియోజకవర్గం జూన్ 15 (తెలంగాణపత్రిక) ప్రతిభ పురస్కార్ అవార్డ్స్ - 20214-20025ప్రముఖ వ్యాపారవేత్త రావిపాటి వెంకటేశ్వర్రావుఈ రోజు ది 15-6- 25న సంగెం గ్రామం పద్మశాలి భవనంలో ఉదయం 11 గంటలకు ఇటీవల ఉద్యోగం పొందిన ఉద్యోగులకు 24-25 విద్యా సంవత్సరంల్లో. పదవతరగతి, ఇంటర్మీడియేట్ లలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం పులిరాజశేఖర్, ఆధ్వర్యంలో మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో కందకట్ల నరహరి, అధ్యక్షత వహించడం జరిగినది. ౹ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త రావిపాటి వెంకటేశ్వరరావు హజరై అన్నీ రంగాలలోని చదువుకొని విద్యార్థులు గొప్ప గొప్ప స్థాయిలో పదవులలో హెూదాలలో సాధించాలన్నారు ఈ సందర్భంగా అన్నారు. ప్రతివ్యక్తిలో ఏదోక ప్రతిభ ఉంటుంది అ ప్రతిభకు మెరుగులు దిద్దితే యువతియవకులు భవిష్యత్తుతో ఎదగాలని హాజరైన సుమారు 200మంది విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి వ్యాపార వేత్త వెంకటేశ్వరరావు ప్రసంగించరు. అలాగే ఇంటర్మీడియట్ అధిక మార్కులు సాధించిన ఇక్షావార్, పదవ తరగతి గుండు కార్తీకదుర్గ నగదు పురస్కారం అదేవిధంగా 150 మంది వివిధ రంగాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి ప్రతిభ పురస్కార్ అవార్డు,మేమోటో, శాలువాలతో బొకేలతో,మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ వరంగల్ ప్రశంస పత్రాలతో ప్రతిభ పురస్కార్ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ కందకట్ల కళావతి నరహరి,ఎస్సై నరేష్, ప్రొపెసర్ . శ్రీనివాస్,తాసిశీల్దార్ తోట రవిందర్,కాసం.చంద్రరెడ్డి,సైకాలజిస్ట్ బొజ్జ. సురేశ్, చిందం.లింగమూర్తి, రౌతు కోటేశ్వర్, రౌతు శ్రీనివాస్, మునుకుంట్ల.రాజు. మెట్టుపల్లి.రమేష్ మేడిశెట్టి చందర్ రావు,రౌతు.కోటేశ్వర్, మునుకుంట్ల మధు, మునుకుంట్ల కోటేశ్వర్,మాజీ యంపిటిసి యం, మల్లయ్య, మెట్టుపల్లి కొమురయ్య, చిలువేరు శ్రీనివాసులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు, గురువులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తూట్ మినీ కార్యాలయం ఓపెనింగ్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూన్15(తెలంగాణ పత్రిక ) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో 2025 జూన్16వ తేదీ సోమవారం రోజున ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ గోల్డ్ లోన్ కార్యాలయం ఉదయం 9 గంటలకు ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ యుగంధర్ ప్రారంభించడం జరుగుతుందని ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ పున్నం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ... మా ఫైనాన్స్ సంస్థద్వారా మండలంలోని వినియోగదారులకు ఐదు నిమిషాల వ్యవధిలో తక్షణ బంగారు రుణాలు తీసుకోవచ్చని ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు ఉంటాయని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మా ఫైనాన్స్ సంస్థ సేవల కొరకు ఈ క్రింది నెంబర్ ని(9989629123) సంప్రదించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రాజేందర్, భాగవతపు రాజు,స్వరూప పాల్గొన్నారు.




# జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ కరపత్రాల విడుదల



సత్తుపల్లి, జూన్ 15, (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు గురించి, ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్నిటి గురించి ఒక్కొక్కటిగా పొందుపరచన కరపత్రాన్నిఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వివరంచారు. ఈ సందర్బంగా అయన కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు కరపత్రం ద్వారా పట్టణాన, ప్రతి గ్రామం లో గడప గడప కు వెళ్ళే విధంగా చేయాలని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కు పిలుపునిచ్చారు.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయి అని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలిపారు.అదే విదంగా ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ వివరాలు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ కోటలో పిల్లలకు అక్షరాభ్యాస



కామారెడ్డి , జూన్ 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ గడికోట లో ఆదివారం కోట వారసులు కామినేని అనిల్ ఆధ్వర్యంలో సరస్వతి పూజ నిర్వహించి అనంతరము చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామినేని అనిల్, రాజేశ్వర్ రావు గారు 2025 సంవత్సరం 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు మొదటి ఇద్దరు విద్యార్థులు సుమయ,నవదీప్ లకు 25,000 వేల చొప్పున తర్వాత విద్యార్థులకు సన్నిహిత -20000, రేవతి- 18000, రాహుల్ 15000 చొప్పున స్కాలర్షిప్లను అందజేయడం జరిగింది. దోమకొండ గ్రామ విద్యార్థులకు ప్రోత్సాకంగా ఇస్తున్న స్కాలర్షిప్లను అభినందిస్తూ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ కామినేని అనిల్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సొసైటీ చైర్మన్ పన్యాల నాగరాజు మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ , అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లు ట్రస్ట్ మేనేజర్ బాబ్జి ప్రతినిధులు గణేష్ యాదవ్ రాజశేఖర్,ఆనంద్,

# పీసా చట్టాన్ని ఉల్లంఘించిన సీతారాంపురం ఇసుక క్వారీ అనుమతులు రద్దు చేయాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూన్ 15 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షతనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అధికారులు వెంకటాపురం (మం)సీతారాంపురం గ్రామం ఆలుబాక (జి) పీసా హెబిటేషన్ పరిధిలో ఉంది. కానీ అధికారులు పీసా చట్ట నిబంధనలు ఉల్లంఘించి వేరే పీసా అయినటువంటి బోధపురం గ్రామంలో పీసా గ్రామ సభను తప్పుగా నిర్వహించడం జరిగినది. పిసా నిబంధనలు పాటించలని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశాలు జారీ చేశారు. సీతారాంపురం గ్రామం ఆలుబాక (జి) పీసా హెబిటేషన్ పరిధిలోనికి వస్తుందని అన్నారు.కానీ అధికారులు పీసా నిబంధనలకు విరుద్ధంగా బోధపురం గ్రామంలో వేరే హెబీటేషన్ అయిన గ్రామంలో పీసా గ్రామ సభను నిర్వహించి జిల్లా పరిపాలన అధికారికి తప్పుడు నివేదిక పంపించడం జరిగినది. జాయింట్ సర్వేలో జియో కోవర్డ్ నెట్స్ కూడా తప్పుగా నివేదిక పెట్టి ఆలుబాక లో తీయాల్సిన ఇసుక ను వేరే పీసా హెబీటేషన్ అయిన బోధపురంలో ఇసుకను తీయడం అనేది పూర్తిగా పీసా చట్ట విరుద్ధమని అన్నారు. తప్పుడు పిసా గ్రామసభను నిర్వహించి తప్పుడు తీర్మానాన్ని ఉన్నత అధికారులకు నివేదిక పంపిన మండల ఎం.పీ.డీ.ఓ మరియు బోధపురం



గ్రామపంచాయతీ సెక్రటరీ ను సస్పెండ్ చేయాలి.అలాగే సీతారాంపురం ఇసుక క్వారీ అనుమతులపై ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఐ.టి.డి.ఏ పి.ఓ సమగ్ర విచారణ జరిపి వారి అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, బొగ్గుల ప్రశాంత్, తాటి నాగరాజ్, సురిటీ సందీప్, రఘు, సంజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిక్లినిక్ ను ప్రారంభించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, జూన్ 15, (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణ పరిధిలోని సిద్ధారం రోడ్, రాజీవ్ కాలనీ నందు సహజ ఫార్మసీ అండ్ పాలిక్లినిక్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాదర్ ఆపరేషన్ నిలిపివేయాలి...

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి**

కామారెడ్డి ,జూన్ 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యారంగ సమస్యలు నిరుద్యోగ సమస్యలు. కగార్ ఆపరేషన్ ఆపాలని ఏఐ వైఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఎస్ డి. వలి ఉల్లా ఖాద్రి డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో నిరుద్యో సమస్య పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వము సంవత్సరానికి కోటి ఉద్యోగాలని ఇప్పటికీ భర్తీ చేయలేని పరిస్థితి అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రాజ్ యువ వికాస్ పథకము పేరిట 16 లక్షల యువకులకు నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని చిన్నచిన్న వ్యాపారస్తు లు చేసుకోవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది బ్యాంక్ అధికారులు గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇప్పటికీ స్పందించడం లేదు అదేవిధంగా రాష్ట్రంలో కామారెడ్డి జిల్లాలో... విద్యను నారాయణ చైతన్య విద్యాసంస్థలు గుర్తింపు లేని విద్యాసంస్థలు విచ్చలవిడిగా అనుమతి లేకుండా డబ్బులే దేంగా లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో బుక్స్ పేరుతో వసూలు చేస్తున్నారని అట్లాగే జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకస్తున్నయని కామారెడ్డి డీఈఓ గారు కార్పొరేట్ విద్యా సంస్థలకు అధిపతిగా మరియు ఎంఈఓ లు ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా కామారెడ్డి జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్న వారిపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూలు విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు అదేవిధంగా డి ఈ ఓ గారికి చిత్తశుద్ధి ఉంటే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలను ఎందుకు మెరుగుపరచడం లేదని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఉంటే టీచర్ లేకుండా నాణ్యతలేని ఆహారమందించడం అదేవిధంగా సరైన సమయానికి టీచర్లు రాకపోవడం జరగవు వసతులు కరవడం ఒక వైపు కార్పోరేట్ శక్తులు విద్యాసంస్థలు జిల్లాలో డివిజన్లో అనుమతి లేకుండా పునుకుంటే జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలో మెరుగుపరచాలని పుస్తకాలు ఇవ్వాలని నిర్మాణంలో లేని పాఠశాలలను నిర్మించాలని శిథిల వ్యవస్థలో ఉన్న పాఠశాలలను మరమ్మత్తులు కొనసాగించాలని ఆయన అన్నారు అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చిట్టీల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులో పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్ధారిస్తున్నారని రియల్ ఎస్టేట్ చిట్యాల వ్యాపారం చేస్తున్న ఉపాధ్యాయులపై జిల్లా కలెక్టర్ గారు చర్య తీసుకోవాలని ఆయన అన్నారు మానవుల ప్రాంతంలో చదువుతున్న బడుగు బలహీన వర్గానికి చెందిన నిరుపేద ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మారిందని గొప్పలు తిప్పలు చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నారాయణ చైతన్య విద్యాసంస్థలను రాష్ట్రంలో జిల్లాలలో తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా కగారు పేరుతో ఆదివాసులను సామాన్య ప్రజలను చత్తీస్గడ్ ఇతర రాష్ట్రంలో తెలంగాణ ముద్దుబిడ్డలను ఎన్కౌంటర్లు పేరుతో దేశద్రోహంతో సమానంగా చేయడం సరైంది కాదని వారితో చర్చలు



జరపాలని చర్చలు జరపకుండా అంబానీ ఆదాని బడా కార్పొరేట్ కంపెనీలకు అమ్ముడుపోయిందని బిజెపి ప్రభుత్వం అని టెర్రరిస్టులు ఉన్న జంకాశ్మీర్ లాంటి అనేక ఉగ్రవాదులను చంపలేక సంపద కోసం కార్పొరేట్ శక్తుల కోసం సొంత బిడ్డలని అభివృద్ధి పేరుతో చంపడం జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వము మోడీ అమిత్ షా అమెరికాకు దత్తపుత్రులుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ . డి. వలి ఉల్లా ఖాద్రి ఏఐవైఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ ఎం ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏఐఎస్ఎఫ్. ఏఐవై ఎఫ్. ఎల్. దశరథ్ మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గంజ్ గేటు వద్ద గుంత వాహనదారులకు ఇక్కట్లు



కామారెడ్డి , జూన్ 15 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలోని గంజ్ రెండో గేటు వద్ద ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. వాహనాలు లోనికి వెళ్లే మార్గం కావడంతో రైతులు విత్తనాలు, ఎరువులను వాహనాల్లో తీసుకెళ్లే క్రమంలో గుంతలో దిగబడుతున్నాయి. దీంతో రైతులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంత పూడ్చివేయించాలని రైతులు కోరుతున్నారు.

# గిరిజన హక్కుల సాధనకై ఢిల్లీ స్థాయిలో లడాయికి సిద్ధం

**- లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రాం నాయక్**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 15)ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐఎంఏ హాల్ జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి - నంగార భేరి.. ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ అధ్యక్షతన గిరిజన హక్కుల సాధనకై రాష్ట్రస్థాయిలో జరిగిన ఉద్యమ కార్యచరణ సమావేశంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రాం నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ , జాతీయ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ పవార్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ , రాష్ట్ర కార్యదర్శులు గోవింద్ నాయక్ , కృష్ణ నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్ , పంతులు నాయక్ , రాష్ట్ర సీనియర్ నాయకులు అజ్మీర సమ్మయ్య లు పాల్గొని మాట్లాడారు . రాష్ట్రకమిటీ తీర్మానం చేస్తున్న ఈక్రింది డిమాండ్స్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఢిల్లీ ఇందిరాపార్క్ వద్ద జాతీయస్థాయిలో జంతర్ మంతర్ వద్ద లక్షలాది గిరిజన ప్రజానీకంతో భారీ ఎత్తున ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు . రాష్ట్ర కమిటీ తీర్మానించిన డిమాండ్స్ తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి , గిరిజనులు సాగు చేస్తున్న పోడు , లావణి భూముల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించి వెంటనే పట్టాలు ఇవ్వాలి , తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడి సామాజిక వర్గానికి స్థానం కల్పించాలి , గౌర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి , కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి , ఎస్టి ల 10% రిజర్వేషన్ ను



కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి , ఎస్టి ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి , శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం గా ప్రకటించాలి , ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ %+.ా.వీం.చీశీ%.18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి , మైదాన ప్రాంతంలో ఎస్టి (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి , నూతనంగా ఏర్పాటైన ఎస్టి తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి , ఎస్టి ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి , ఎస్టి ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి , ఎస్టి లకోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి , నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి , నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు , మేధావులు , విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధ్యక్షులు వీరేష్ నాయక్ , సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ , వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య , నల్గొండ జిల్లా అధ్యక్షులు సైదానాయక్ , నీలకంఠం , ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జంపా నాయక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్ , కల్లూరు నందు నాయక్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిలు లాలూ నాయక్ , కుషాల్ నాయక్ , నాగేశ్వరరావు నాయక్ , చిన్నారావు నాయక్ , హనుమంతు నాయక్ , ఖమ్మం జిల్లా నాయకులు కోటేష్ నాయక్ , రాంబాబు నాయక్ , త్రివేణి నాయక్ , స్వాతి నాయక్ , లక్ష్మీ నాయక్ , రాములు నాయక్ , సోమన్న నాయక్ , బాలు నాయక్ , శ్రీకాంత్ నాయక్ , గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# మండల మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక...

మల్యాల, జూన్ 15(తెలంగాణ పత్రిక)మల్యాల మండలం కేంద్రంలో నూతన మున్నూరు కాపు కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నేళ్ళ రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షులుగా మరాఠీ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ వెలగొండ గంగాధర్, కోశాధికారి మరాఠీ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్లు రౌతు రవి, నలుగొండ సురేష్, సంయుక్త కార్యదర్శిలు దొనకంటి గంగాధర్, గాండ్ల మల్లేశం, ముధం మల్లేశం, సలహాదారుడు కొల్లూరి గంగాధర్, మీడియా కన్వీనర్ వంగల రమేష్, ప్రచార కార్యదర్శి ముద్దం శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. నీతి నిజాయితీ సంఘంలో పనిచేయాలని సమాజంలో మంచి పనులు చేసి సంఘంతో పాటు జిల్లా స్థాయి లో తీసుకొచ్చే విధంగా చూడాలని తెలిపారు. అందరూ కలిసికట్టుగా ఏలాంటి సమస్యలు ఉన్న కూర్చొని చర్చించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో, మున్నూరు కాపు కమిటీ సభ్యులతో పాటు సంఘ సభ్యులు ఉన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్, జూన్ 15(తెలంగాణ పత్రిక)ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కు ప్రజల యొక్క అవసరాలు పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు.ప్రతిపక్ష నాయకులుగా పాదయాత్ర చేసి ఆనాడు ప్రజల గుండెల్లో నిలిచి పోయారని ప్రజల యొక్క ఆకాంక్ష లు తెలిసిన నాయకుడు భట్టివిక్రమార్క అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, దండి రవీందర్,దన్నాసింగ్,షభానా మహమ్మద్,ఊరడిలత,ముల్కల కవిత,తిరుమల,కీర్తి కుమార్,కిషన్,బషీర్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# కలెక్టర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి బాటలో...

**- వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**- పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా.. ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈనెల 16వ తేదీ నాటికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ..**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్15జూన్ ( తెలంగాణ పత్రిక)2024 జూలై 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లా అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వ్యవసాయం, విద్య మరియు వైద్య వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి – మునగ సాగుకు ప్రోత్సాహం. వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ అనేక మండలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయాన్ని అందు కోవచ్చని రైతులకు తెలియజేస్తూ చైతన్యపరిచారు. మునగ సాగు వల్ల లాభాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి రైతులను అధికంగా అభివృద్ధి పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యవంతులని చేస్తున్నారు. చేపల పెంపకం తో మారుమూల గ్రామాల్లో వెలుగు. చేపల పెంపకాన్ని కేవలం చెరువులకే పరిమితం చేయకుండా, వ్యవసాయ క్షేత్రాల్లోని ఫామ్ పౌండ్లలో (ఫార్మ్ పాండ్స్) చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది జిల్లా వ్యవసాయ విధానాల్లో సమగ్ర వ్యవసాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్) ప్రోత్సహించేందుకు తీసుకున్న వినూత్న నిర్ణయంగా నిలిచింది.ప్రతి రైతు పొలం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ గుంతలను కేవలం సాగునీటి ఉద్దేశానికే కాకుండా, చేపల పెంపకానికి ఉపయోగించాలనే ఆలోచనతో కలెక్టర్ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం, ఆహార భద్రత, మరియు వ్యవసాయ ఖర్చుల్లో తగ్గుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో అంతర్ పంటగా ఫామ్ పౌండ్ ఇళ్లలో చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పలు యూనిట్లను స్థాపించి నిరూపించారు. ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యం. జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన దిశను అందిస్తూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా బయోచార్ తయారీని ఆచరణలో చూపించి రైతులకు ప్రేరణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో మట్టికి పోషకాలు అందిస్తూ దిగుబడులు పెంచే బయోచార్ తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు వివరించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయాన్ని ఆశ్రయించి రైతులు ఆర్థికంగా ముందుకు సాగాలని దృఢ సంకల్పాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పద్ధతులపై రైతుల్లో అవగాహన పెరిగేలా చర్యలు చేపట్టారు. జిల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఇది కీలకంగా మారుతోంది. సహజ వనరుల వాడకంతో పాటు వ్యయాన్ని తగ్గించడంలో బయోచార్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. లిప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి గాను జిల్లాలో మూడు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం లో కీలక పాత్ర పోషించారు. గిరిజన జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు.అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు, వంద పడకల ఆసుపత్రుల నిర్మాణాలకు అనుమతులు,అత్యవసర వైద్యం కోసం అవసరమైన వాహనాలు వంటి సదుపాయాలను ఆసుపత్రులకు అందించేలా చర్యలు చేపట్టారు.ప్రతి ఒక్క రోగికి సరైన సేవలు అందేలా వైద్య సిబ్బందికి మార్గనిర్దేశం చేసి, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు.జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవ గిరిజనులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు దోహదపడుతోంది. పర్యావరణ పరిరక్షణ – ఔషధ మొక్కలపై ప్రజలకు అవగాహన. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కళాశాలల్లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తులసి, రణపాల, వెలగ, ఉసిరి వంటి ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు నాటేందుకు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణతో పాటు విద్యార్థులు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నారు.ప్రతి విద్యాసంస్థలో క్రమంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నది కలెక్టర్ ఉద్దేశం.విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కల్పించేందుకు గాను పాఠశాలల్లో సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేసి విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా వనమహోత్సవంలో పెద్ద ఎత్తున ప్రజలకు ఉపయోగపడే మొక్కలను మాత్రమే నాటటానికి సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ఆసక్తి పెరిగి, ఆచరణాత్మకంగా ప్రకృతి పరిరక్షణ పట్ల చొరవ పెరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యభద్రతకు కూడా ఒక శుభ సంకేతంగా నిలుస్తుందని జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు. జాతీయ గుర్తింపు దిశగా జిల్లా. జిల్లాలో భౌగోళిక శాస్త్రం పై ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే మూడవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ జిల్లా భద్రాద్రి జిల్లాకు మంజూరు కావడం లో ఆయన తీసుకున్న చొరవ ప్రశంసనీయమైనది.ఇది భవిష్యత్తులో విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందించేలా మారనున్నది. ఇంకుడు గుంతల ఉద్యమం – దేశం మొత్తం జిల్లా వైపు చూసేలా చేసింది. కేవలం ఆదేశాలిచ్చే స్థాయిలో పరిమితం కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి, మట్టి మోసి, ప్రజల మధ్య పనిచేయడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచారు.అధికారులే కాదు, ప్రజలందరూ కలెక్టర్ ఆదర్శాన్ని అనుసరించి, పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణంలో పాలుపంచుకున్నారు. ఈ ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా పటిష్టమైన అడుగులు వేసింది.ఈ ప్రజాప్రేరిత ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. భద్రాద్రి జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణంలో భద్రాద్రి మోడల్ గా నిలిచింది. పేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలితం. పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా ప్రత్యేక కృషి చేశారు. ఆయన పర్యవేక్షణలో అన్ని సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా కొనసాగి, పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు తనిఖీలు నిర్వహిస్తూ, పథకాల అమలు పురోగతిని స్వయంగా సమీక్షించారు. అన్ని పథకాల్లో అక్రమ లబ్ధిదారులను తొలగించి, అర్హులైన పేదల వివరాలను అప్‌డేట్ చేయడం ద్వారా వాస్తవంగా అవసరమైన వారికి మేలు చేకూరేలా చేశారు.ప్రతి ఒక్క పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్ , అధికారులతో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సంక్షేమ పథకాల ఫలాలను నిస్వార్థంగా ప్రజలకు అందించారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పులు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారు. జిల్లాలో మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం ప్రారంభం .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో మరో వినూత్న అధ్యాయం ప్రారంభమైంది. పర్యావరణహితం మరియు తక్కువ వ్యయంతో నిర్మాణాలు చేపట్టే దిశగా జిల్లాలో ప్రయోగాత్మకంగా మట్టి నుండి ఇటుకలు తయారీ చేపట్టారు. ఈ ఇటుకలను వినియోగించి కొన్ని ప్రహరీ గోడల నిర్మాణం విజయవంతంగా పూర్తి చేశారు.ఈ ప్రాజెక్టు తొలి దశ విజయవంతం కావడంతో, రానున్న సంవత్సరంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం




చేపట్టేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. దీనివల్ల నిర్మాణ వ్యయం తగ్గుతుండగా, స్థానిక వనరులను వినియోగించడం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమం పాఠశాలల భద్రత, సౌందర్యానికి తోడ్పడడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలుస్తోంది.ఈ విధంగా, ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, స్థానిక స్థాయిలో లభ్యమయ్యే మట్టిని సద్వినియోగం చేస్తూ, కొత్త తరం నిర్మాణాలకు మార్గం వేస్తూ జిల్లా మరో ముందడుగు వేసింది. గిరిజన సంస్కృతి చాటిన "ఏరు ఫెస్టివల్ " జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక విలువలు ప్రపంచానికి పరిచయం చేసే విధంగా "ఏరు ఫెస్టివల్" ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా గిరిజన తెగల జీవన విధానాన్ని, పాటలు, నృత్యాలు, హస్త కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించే అవకాశం లభించింది.ఈ వేడుకలో స్థానిక గిరిజనులు తమ పరంపరాగత దుస్తుల్లో పాల్గొని, తమ ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా స్టాల్స్, ప్రదర్శన మండపాలు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన జీవన శైలి పై విశేష అవగాహన కలిగించారు.కలెక్టర్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, గిరిజనుల విలువైన ఆచారాలను విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అభినందనీయం. జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయికి గిరిజన సంప్రదాయాలను తీసుకెళ్లే దిశగా ఇది ఒక ముందడుగుగా నిలిచింది.జిల్లా అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా పని చేస్తూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపే విధంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రతిరోజూ 24 గంటలూ అందుబాటులో ఉంటూ, అత్యవసరాలపై తక్షణ స్పందన, అధికార యంత్రాంగం పట్ల సమన్వయం, ప్రజల బాగుపై ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు.ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీ పర్యవేక్షణతో పాటు, ప్రతి శాఖ పనితీరును నిరంతరం సమీక్షిస్తూ జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల అభ్యర్థనలపై స్పందిస్తూ వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ విధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా శ్రమిస్తున్న కలెక్టర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

---

## పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు స్వాగతం పలికిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, జూన్ 15(తెలంగాణ పత్రిక)పిసిసి ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన దుద్దిళ్ల శ్రీనుబాబు మంథని వెళ్తున్న క్రమంలో బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.గత ఇరవై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పని చేస్తున్న శ్రీనుబాబు కు



పిసిసి లో స్థానం కల్పించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కాంపెల్లి కీర్తి కుమార్,పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్,దన్న సింగ్,సిరాజ్, ఖమ్రుద్దీన్, జూపాక సుదర్శన్,మీరజ్,ఇమామ్,ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, హసీనా,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరకారం లో కె,సి,ఆర్ నగర్ కాలనీ

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జూన్ 15 తంగళ్ళపల్లి మండలం మండేపల్లి శివారులో గల కె,సి,ఆర్ కాలనీ లో వీధి దీపాలు వెలుగక నెలలు గడుస్తున్నాయి సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోక నిమ్మకు నీరెత్తినట్టు వేవాహరిస్తున్నారు. పైగా వర్షాకాలం పందుల బెడద వాటితో చిన్నపిల్లలు పెద్దలు రోగాలపాలు అయ్యేలా ఉన్నామని భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇలాంటి సమస్యలతో స్థానిక ప్రజలు సతమతం అవుతున్నారు. కావున దయచేసి సంబంధిత అధికారులు కె,సి ,ఆర్ నగర్ కాలనీ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.





## ప్రైవేట్ పాఠశాల బస్సుల డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

మునగాల – ప్రతినిధి, జూన్ 15, (తెలంగాణ పత్రిక) ప్రైవేట్ పాఠశాలల బస్సుల డ్రైవర్లు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని, విద్యార్థులను ఎక్కించుకునేటప్పుడు నెమ్మదిగా ఎక్కించుకోవాలని, మలుపుల వద్ద వేగాన్ని నిరోధించాలని తెలియ జేశారు. పిల్లలకు రక్షణగా ఉండాలని తెలియ జేశారు. ముందు వెళు న్న వాహనాలను అధిగ మించేటప్పుడు జాగ్రత్త వహించారు. ఎదురు గా వస్తున్న వాహనానికి సైడ్ ఇచ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.



## ఘనంగా సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు...

మల్యాల, 15 జూన్ తెలంగాణ పత్రిక మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుల అత్తిలి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి క్రేన్ తో గజమాల వేసి ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ... తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్ తోట్ల చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మ్యాల కృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకట్ల జలంధర్, హనుమంతు, నక్క అనిల్, హరినాథ్ మిట్టి శ్రీనివాస్, సంజీవ్ గౌడ్, బండి రవి గుర్రం శ్రీకాంత్, సైదల అంజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అప్పుల బాధతో ఆత్మహత్య..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ప్రేమానందం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల కేంద్రంలో నీ దుద్దెడ పద్మ భర్త శంకర్ వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు వారికి ముగ్గురు కుమారులు ఒక కుమారుడికి ఇటీవలే పెళ్లి అయింది పెళ్లికి కొంత అప్పు కూడా అయింది దీనికి తోడు వరి పంట బాగా పండలేదు నా భర్త పట్టుకున్న మామిడి తోట నష్టం వచ్చింది. నా భర్తకు ఆరోగ్యం కూడా సహకరించడం లేదు ఎప్పటికీ ఇదే తలుచుకుంటూ ఉండేవాడు. నిన్న అనగా శనివారం సాయంత్రం ఇంటి



నుండి వెళ్ళాడు ఈరోజు ఉదయం వ్యవసాయ పొలం వద్ద ఉరి వేసుకొని చనిపోయినట్టు మా బంధువులు ఫోన్ ద్వారా తెలిపారు. అక్కడికి వెళ్లి చూసేసరికి నా భర్త ఉరి వేసుకుని చనిపోయి ఉన్నాడు ఆరోగ్యం సహకరించక, చేసిన అప్పులు తీర్చలేక నా భర్త ఆత్మహత్య చేసుకున్నాడు.. నా భర్త మరణం పై ఎలాంటి అనుమానం లేదు అని చెప్పగా వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై ప్రేమానందం తెలిపారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సన్మానించిన డాక్టర్ బాలు

కామారెడ్డి ,జూన్ 1 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని ఆదివారం వారి కార్యాలయంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు సన్మానించారు పేదప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రావాలని కామారెడ్డి అభివృద్ధికి కావాల్సిన నిధుల మంజూరుకు కావలసిన చర్యలను తీసుకోవాలని కోరడం జరిగింది,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, కిరణ్ కుమార్,రాజు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మఠంపల్లి జూన్ :15(తెలంగాణ పత్రిక) మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామం నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 -1998 సంవత్సరంలో పదవ తరగతి(బ్యాచ్ ) చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు తమకు చదువు నేర్పిన గురువులను తమ ఆత్మీయ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలని ఏర్పాటు చేసుకున్న వేడుక (ఒక అపురూప వేదిక) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అని ఈ సమ్మేళనంలో తమకు అప్పుడు చదువు నేర్పిన గురువులను తమ చిన్ననాటి స్నేహితులతో గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను తరగతి గదులలో ఆనాటి మధురస్మృతులను నెమర వేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు ఈ కార్యక్రమంలో తమకు చదువు నేర్పిన గురువులను గౌరవ సత్కారాలతో పూలమాలలతో శాలువాతో సత్కరించి తన విధేయతను తెలుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులైన మేము 28 సంవత్సరాల తర్వాత మరల ఇలా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సంతోష వేడుకకు కృషిచేసిన తమ చిన్ననాటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ




సంతోష క్షణాలు చిరకాలం మదిలో మధురస్మృతి లా ఉండిపోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆనాటి గురువులు దేవదానం సుధాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి వీరారెడ్డి హనుమంతరావు భవాని ట్యూషన్ టీచర్ చైతన్య (సార్ )తదితరులు పాల్గొన్నారు.తాము చదువుకున్న పాఠశాలకు తమ బ్యాచ్ తరపున కొంత నగదును హెచ్ఎం కీత శ్రీనివాసరావుకు అందజేశారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ కేజీ టు పీజీ బాయ్స్ స్కూల్ ప్రాంగణంలో 1977 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 48సంవత్సరాల తర్వాత ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. “విపరీతమైన డబ్బు ఖర్చు పెట్టీ విలువల్లేని విద్యను ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలల ద్వారా మన పిల్లలకు కొని తెచ్చుకుంటున్నాం. ఇప్పటికీ అంతో ఇంతో విలువలు అందేది ప్రభుత్వ బడుల్లోనే అని అన్నారు. సహజ సిద్ధమైన ఆహారం, సంప్రదాయ ఆటలు, ఆరోగ్య యోగ క్షేమాలు, బడి తర్వాత కొట్టిన ఈతలు, మరుపు రానివని”అందరూ తమ ఆనందాలను పంచుకున్నారు. బోధన చేసిన గురువుల పేర్లను, వారివారికి మార్గదర్శులైన గురువుల సేవలను గుర్తు చేసికొని కొనియాడినారు 40 సంవత్సరాలుగా సౌదిలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న అప్పటి విద్యార్థి “ఈ కార్యక్రమంలో నేను తెలుగు మాట్లాడలేక పోతున్నా క్షమించండి”అని ఆప్యాయతగా తన మిత్రులను వేడుకోవడం తన అభిమాన గొప్పదనాన్ని చూపిస్తుంది. ఈ పాఠశాల అప్పటి



ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి కుమారుడు సాంకేతిక విద్యా శాఖలో రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ వివిధ విభాగాల ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు 48సంవత్సరాల క్రితం అనుభవించిన జ్ఞాపక బాల్యామృతాన్ని మళ్ళీ ఒక్కసారి ఆనందంగా ఆస్వాదించుకున్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

గంరావు పేట తెలంగాణ పత్రిక జూన్ 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలు కల్పించే దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ ) మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ 13 జూన్ నుండి ప్రారంభమైందని, అలాగే రెండో విడతలు అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్.ప్రొఫెసర్. శ్రీమతి.విజయలక్ష్మి తెలిపారు. దోస్త్ నమోదు ప్రక్రియలో



విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి హెల్ప్ లైన్ సెంటర్లో పరిష్కారం పొందగలరని, కళాశాలలో దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కొరకు మూడవ విడతలో భాగంగా జూన్ 13వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని,చివరి తేదీ ఈ నెల 19న నిర్ధారించడం జరిగిందని, అలాగే ఈనెల 30వ తేదీ నుండి మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు నాన్ టీచింగ్ బృందం పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 15)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో కుంటాల హరీష్, ఆత్మహత్య చేసుకొని నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. పదవ తరగతి స్నేహితులు ఆదివారం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు .ఈ కార్యక్రమం లో చిలువేరి నాగరాజు, బండారి మహేందర్, సావనపల్లి అనిల్, విలాసాగర్ వెంకటేష్ ,కుంట వెంకటేష్ ,దూస వెంకటేష్ , కె. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు...




**- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...**

**- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...**

చిగురుమామిడి,జూన్15 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట ప్రభుత్వ పాఠశాల 1999-2000వ 10వ తరగతికి చెందిన దాదాపు 70మంది పూర్వ విద్యార్థులు 25సంవత్సరాలకు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని పెద్ద ఎత్తున సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను,



ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు రాజిరెడ్డి,లింగారెడ్డి,హరికిషన్, అంజిరెడ్డి, శ్రీవాణి,పూర్వ విద్యార్థులు సిద్దుల సుదర్శన్ యాదవ్,చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ మక్బుల్ పాషా, బోయిని సంపత్,గుళ్ల కిష్టయ్య, బత్తిని వెంకటేశ్వర్, కూతురు రాజిరెడ్డి, కర్నాల శ్రీనివాస్,గుళ్ళ తిరుపతి,కూతురు శ్రీకాంత్ రెడ్డి,దామ శ్రీనివాస్,బుర్ర రాజు, బుర్ర శ్రీనివాస్,జాగిరి కుమార స్వామి,చంద్రశేఖర్,గూల్ల శ్రీకాంత్, బత్తిని శ్రీను,రజిత,జోష్ణ,వీరవనిత,సుజాత,అనిత,సరళ, శ్రీలత సబిత,తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

**- జూన్ 22న జరిగే జిఎంపిఎస్ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి**

**- జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గొల్ల కురుమల హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలకు సిద్దంగా ఉండాలని, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్ద గూడూరు మండల కేంద్రంలో వంగ పండ్ల మల్లేష్ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ, గొల్ల కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలని వారు కోరారు. గొల్ల కురుమలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలని, ప్రభుత్వాలు అలాంటి అవకాశాలు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు గొర్రెలు పంపిణీ చేస్తామని గొల్ల కురుమలను మోసం చేసిందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు గొల్ల కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని అమలు చేయడంలో మాత్రం వైఫల్యం ఉందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనియెడల గొల్ల కురుమల అందరిని కలుపుకొని ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలు జూన్ 22వ తేదీ, ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎస్వీఎల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశామని తెలిపారు . ఈ



మహాసభలకు గొల్ల కురుమలు, సొసైటీ అధ్యక్షులు, గొల్ల కురుమ యువత పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టే వెంకటేశ్వర్లు, నూకల సురేందర్, గుండెబోయిన మల్లేష్, గజ్జి మహేష్, బత్తుల లక్ష్మణ్, కోరే కుమారస్వామి, కుండే కిషన్, పాయిరాల వెంకటేష్, పోతరాజు రవి, తదితరులు పాల్గొన్నారు.

**జిఎంపిఎస్ పెద్ద గూడూరు మండల నూతన కమిటీ ఎన్నిక....**

జి ఎం పి ఎస్ పెద్ద గూడూరు మండల కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ఎంపిక చేశారు. మండల అధ్యక్షులుగా వంగపండ్ల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గజ్జి మహేష్, ఉపాధ్యక్షులుగా కుండే కిషన్, సహాయకార్యదర్శిగా పోతరాజు రవి, గౌరవ అధ్యక్షులుగా నూకల ఉపేందర్, గౌరవ సలహాదారులుగా నూకల సురేందర్, గుండెబోయిన మల్లేష్, ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ఏకగ్రీవంగా ప్రకటించారు.

# రైతు నేస్తం పథకం ప్రారంభం....

**- రాయపోల్ వ్యవసాయ శాఖ అధికారి నరేష్.**

దుబ్బాక ప్రతినిధి, జూన్15(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టబోతున్న రైతు నేస్తం పథకం ప్రారంభోత్సవం వర్చువల్ గా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసానికి రైతులు రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కి హాజరు కావాలని రాయపోల్ మండల వ్యవసాయ శాఖ అధికారి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు, కొరకు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలో రాయపోల్, చిన్నమాసాన్ పల్లి, వడ్డేపల్లి రైతు



వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం 4.00 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో వర్చువల్ గా రైతు నేస్తం పథకం ప్రారంభించి రాష్ట్ర రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సిఎం ప్రసంగం వినడానికి జిల్లా వ్యాప్తంగా 71 రైతు వేదికలలో రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకానున్నారు. రాయపోల్ మండల రైతులు సీఎం ప్రసంగం వీక్షించడానికి రాయపోల్, చిన్నమాసాన్ పల్లి, వడ్డేపల్లి రైతు వేదికల ద్వారా రైతులకు ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయిని శేఖర్ ముదిరాజ్

తెలంగాణ పత్రిక జూన్ 15 నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు సార్ గారికి హృదయపూర్వక వందనాలుతెలంగాణ యూత్ జర్నలిస్ట్ పేడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బోయిని శేఖర్ ముదిరాజ్ రాయికోడ్ మండలం హస్నాబాద్ గారిని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ రావు సార్ గారు యూనియన్ కు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించటం జరిగిందిన న పై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ రావు సార్ గారికి హృదయపూర్వక వందనాలు తెలుపుతూ మరియు తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షునిగ అవకాశం ఇచ్చినందుకు యూనియన్ సభ్యులకు మరియు ఏ చిన్న సమస్య ఉన్న త్వరలోనే ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి మండలం నుంచి మండల అధ్యక్షులను మరియు సభ్యులను అందరితో సమావేశం ఏర్పాటు చేసి మండలాల అధ్యక్షులు భారీగా తరలివచ్చేలా చూడాలని అలాగే ప్రతి ఒక్కరు మీటింగ్ హాజరై కొన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించి అక్రిడేషన్ కు సంబంధించి మరియు కార్పొరేట్ పండు అలాగే ఎల్ఐసి పాలసీ వివిధ రకాల సౌకర్యాలు కల్పించబడును త్వరలోనే తేదీ నిర్ణయించి ప్రతి ఒక్కరి కి యూనియన్ సభ్యులకు న్యాయం చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు తేదీని ప్రకటించడం జరుగుతుంది కావున ప్రతి




ఒక్కరు పాత ఐడి కార్డు లు తీసుకోని వాలా ఆధార్ కార్డు తీసుకోని రాగలరు అన్ని జిల్లాల మండల అధ్యక్షులు వారి మండలం ల యూనియన్ సభ్యుల పోన్ నుంబర్లు వారు చేస్తున్న పత్రిక పేరు రాసుకొని సమావేశం రోజు హాజరుకాగలరు రాష్ట్ర స్థాయిలో వున్నా తెలంగాణ యూత్ పేడరేషన్ సభ్యులకు నమస్కరించి వేడుకుంటున్నాను మి అందరి సహకారం మి ఆశీస్సులు ఎల్లవేళలా నాపై ఉండాలని కోరుకుంటున్నాను మి శేఖర్ తెలంగాణ రాష్ట్ర యూత్ పేడరేషన్ ఉపాధ్యక్షులు

# స్థానిక సంస్థల ఎన్నికలకి టిడిపి శ్రేణులు సిద్ధం కావాలి

**- మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు నాగేశ్వరరావు నాయక్**

మఠంపల్లి :జూన్ 15 (తెలంగాణ పత్రిక) మఠంపల్లి మండలం కల్వపల్లి తండా లో గ్రామ కమిటీ నిర్మాణం మఠంపల్లి మండల టిడిపి అధ్యక్షులు బానోతు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగినది. కాల్వపల్లి తండ గ్రామ శాఖ అధ్యక్షునిగా భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శులుగా బానోతు హుస్సేన్ నాయక్ ను ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షులు బానోతు నాగేశ్వరరావు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు, అదేవిధంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా అతను పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మంచి తండ గ్రామ



శాఖ గ్రామ శాఖ అధ్యక్షులు జరుపుల బాబు నాయక్, గ్రామ నాయకులు భూక్య దూప్ సింగ్, కమిటీ సభ్యులు బానుతు కృష్ణవేణి, కోటి బానోతు, హుస్సేన్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న దేవస్థాన చైర్మన్ రాజిరెడ్డి

దుబ్బాక ప్రతినిధి, జూన్15(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలం కూడవెల్లి రామలింగేశ్వర దేవస్థానం ఈఓ విశ్వనాద శర్మ పదవి విరమణ వీడ్కోలు సందర్భంగా ఆదివారం దేవస్థాన చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి ఈఓ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు పుద్దోజి ప్రభాకర్ చారి, యాదగిరి, కమటం లత మల్లేష్, నాగరాజు, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో సెక్షన్ 144 అమలులోకి

**- ఆలయ ప్రధాన రహదారి రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చివేతలు.**

వేములవాడ, జూన్, 15, తెలంగాణ పత్రిక.ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో భద్రతా చర్యలలో భాగంగా జిల్లా అధికారులు, పోలీస్ శాఖ కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. బ్రిడ్జి నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు కూల్చివేతల కార్యక్రమాన్ని శాంతియుతంగా, అడ్డంకులు లేకుండా చేపట్టేందుకు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163(3), సెక్షన్ 144 సిర్ పిసి అమలులోకి తీసుకువచ్చారు.ఈ



PROCEEDINGS OF THE TAHSILADAR & EXECUTIVE MAGISTRATE, VEMULAWADA
Proc.No.B/311/2025 Date: 15.06.2025
Present: - Sri K. Vijayaprakash Rao.
Sub:- Land Acquisition - Rajanna Sircilla District - Vemulawada Town & Mandal - Land Acquisition of 8066.00 Sq.Yrds along with (246) Structures for 80 fts road widening work between Sri. Raja Rajeshwara Temple to Mulavagu Bridge in the limits of Vemulawada Village & Mandal - Award Passed - Taking Possession over the land and demolish the acquired structures - Promulgation of Section 163 (3) of BNSS (Sec.144 Cr.P.C.) at Vemulawada Town - Orders - Issued
Ref:- 1. District Collector, Rajanna Sircilla Proc. No. G2/77/2024, Dt: 06.05.2025, 07.05.2025 & 09.05.2025.
2. This Office Lr.No. B/476/2024, Dt: 13.06.2025

ORDER

Through the reference cited, the District Collector, Rajanna Sircilla has approved General Award under Rule 26 of Telangana State RFCTLARR Rules, 2014 and U/s 23 & 30 of RFCTLARR Act, 2013 (Act No.30 of 2013) for acquisition of lands/Structures for 80 fts road widening work between Sri. Raja Rajeshwara Temple to Mulavagu Bridge in Rajanna Sircilla District in the limits of Vemulawada Village & Mandal. Notices were issued to the concerned awardees to vacate the acquired land. Taking the physical possession of land and removal of the Structures scheduled from 16.06.2025 from 6.00 am to till completion.

2. To ensure smooth and Peaceful demolition of structures, and in exercise of the powers conferred under section 163(3) of BNSS, the undersigned do here by promulgate order under section 163 (3) of BNSS (Sec.144 Cr.P.C) against the Public in general at Vemulawada Town from 16.06.2025, 6.00 am until completion of work and this order prohibits assembly of public within a radius of (100) meters from the periphery of Vemulawada Town Premises.

3. The Station House Officer, Vemulawada Urban Instructed to take necessary action.

4. This order shall be effective from 16.06.2025 from 6.00 am to until completion of work

Tahsildar & Executive Magistrate, Vemulawada.

Copy submitted to the Collector, Rajanna Sircilla for kind information.
Copy submitted to the Superintendent of Police, Rajanna Sircilla for kind information
Copy submitted to the Revenue Divisional Officer, Vemulawada for kind information

మేరకు జూన్ 16, 2025 ఉదయం 6 గంటల నుంచి కూల్చివేతల పనులు పూర్తయ్యే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. కూల్చివేతల ప్రాంతమైన ఆలయ ప్రాంగణం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడటం పూర్తిగా నిషేధించబడినట్లు పేర్కొన్నారుఅధికారుల సూచన మేరకు ప్రజలు సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దుబ్బాక ప్రతినిధి, జూన్15తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చికోడ్ గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చికోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో జరిగింది. పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా వారికి సన్మానం చేశారు. పూర్వ విద్యార్థులు చదువుకున్న రోజులను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రాయికోడ్ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో పట్లోళ్ళ సంగమేశ్వర్ పాటిల్ సన్మాన

రాయికోడ్, మే 15 తెలంగాణ పత్రికరాష్ట్ర వీరశైవ లింగయత్ లింగ బలిజ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ళ సంగమేశ్వర్ పాటిల్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించినందకు రాయికోడ్ మండలం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. శనివారం రుద్రరాం దగ్గరలో గల గణేష్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్యాలయంలో, సమావేశం ఏర్పాటు చేసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, రాయికోడ్ మండలం. వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు. కర్చల్ దాడువై పవన్ కుమార్. పీపాడ్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అనిల్. ప్రధాన కార్యదర్శి. ధర్మాపూర్ శివ శంకర్. ఉపాధ్యక్షులు. హస్నాబాద్ జగన్ పాటిల్. చెర్లరాయిపల్లి కాశి అనిల్ పాటిల్. యువత ప్రధాన కార్యదర్శి. యెంటూరి వీరన్న. సలహాదారులు. యేనికేపల్లి గ్రామ రమన్న పాటిల్. చెర్ల రాయిపల్లి గ్రామ. పట్లోళ్ళ



చంద్రశేఖర్ పాటిల్. రిటైడ్ టీచర్. హస్నాబాద్ గ్రామ మణయ్య. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు. పృథ్వి రాజ్ అలాగే సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చెరువులో మునిగి రైతు మృతి....




వెల్దుర్తిమండలం, జూన్, 15 (తెలంగాణ పత్రిక):మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో శనివారం ఓ రైతు చెరువులో నీట ముని గి మృతి చెందాడు. పోలీసులు కుటుంబ సభ్యుల క థనం మేరకు... గ్రామానికి చెందిన మల్ల శంకర య్య(46) వ్యవసాయం



చేసుకుంటూ జీవనం సాగి స్తుండేవాడు. తమ కుటుంబంలోని మల్ల నాగరాజు మృతి చెందగా శనివారం దశదినకర్మ ఉండడంతో స్థానిక ఊర చెరువులో స్నానం కోసం వెళ్లి నీట ము నిగి చనిపోయాడు. రామయంపేట ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లు చెరువులో గాలించి శంకరయ్య మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య పద్మ ఇద్దరు కూతుర్లు ఉండగా ఒక కూతురు వివాహం జరిగింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు

# ఘనంగా ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు.చొక్కయ్య గౌడ్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 15:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు,ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్ -వెంకటమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యాపేటలోని శనివారం రాత్రి చొక్కయ్య స్వగృహం నందు అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా ఉన్నత శిఖరాల అధిరోహించి ప్రజలకు సేవలు అందించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ కోల సైదులు, మాజీ వార్డ్ నెంబర్ యర్కచర్ల నర్సయ్య, ఓబీసీ



సెల్ అధ్యక్షుడు కోల పెద్ద సైదులు, చింతకాయ వీరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాయికల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

రాయికల్ జూన్ 15(తెలంగాణ ప్రతిక):రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు.కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఇట్టి శిబిరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు.సమాచారం కొరకు ప్రోగ్రాం చైర్మన్ మ్యాకల రమేష్ 9849838893, కో చైర్మన్ కడకుంట్ల నరేష్ 9701191662 , కట్ల నర్సయ్య 9440995521, చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుక

చర్ల జూన్ 15(తెలంగాణ పత్రిక)మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కుల పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ సందర్భంగ చర్ల మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీను, జిల్లా ఎస్టీసెల్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోడి చలపతి, మాజీ ఎంపీటీసీ పద్మజ, సీత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సల్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, చిలకమర్రి మురళి, జవ్వాది రవి, సుందరి సురేష్, ఆవుల పుల్లారావు, భాస్కర రావు, సత్తిబాబు, కుమార్, జోగారావు, శేషగిరిరావు, సత్యనారాయణ, కోటేష్, జనార్దన్ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు



విజయ్ నాయుడు, రమేష్, ప్రశాంత్, సురేష్, బాలకృష్ణ, సంతోష్, వినోద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజా, మహిళా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మండల నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరైనారు.

# వర్ష కాలంలో ప్రజలు జాగ్రత్తగ ఉండాలి

**- భారందిబి దత్తు పటేల్ అన్నారు**

తెలంగాణ పత్రిక జూన్ 15రాయికోడ్ మండల్ హుల్గెర గ్రామానికి చెందిన భారందిబి దత్తు పటేల్ మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో జాగ్రత్త ఉండాలి కలుషిత నీరు తాగకుండా జాగ్రత్తపడాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎటువంటి రోగాలు, జ్వరాలు దరి చేరవని తెలంగాణ పత్రిక ద్వారా ప్రజలకు తెలపడం జరిగింది.



# సిద్దిపేటలో... మెమోరియల్ రన్....





**- ఇద్దరు కానిస్టేబుళ్ల జ్ఞాపకార్థం నీర్వహించిన సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఫౌండర్ సభ్యులైన పరంధాములు, వెంకటేష్ ఇద్దరూ పోలీస్ కానిస్టేబుల్స్ గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి జ్ఞాపకార్థం సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెమోరియల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొగుట సిఐ లతీఫ్ పాల్గొని మాట్లాడుతూ పరంధాములు, వెంకటేష్ విధి నిర్వహణలో నిజాయితీతో పని చేసే వారని అన్నారు. చెప్పిన పని చేసి తీరేవారని ముఖ్యంగా సీసీ కెమెరాలు సంబంధించిన విభాగంలో ఎంతో నిష్ణాతులని అన్నారు. అనేక కేసులు చేదించడంలో వీరి ఇరువురి పాత్ర అమోఘమని... అదేవిధంగా సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులను ఇద్దరిని కోల్పోయామని, అటు డిపార్ట్మెంట్ పరంగా ఇటు వ్యక్తిగతంగా నాకు తీరని లోటని అన్నారు. రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సమాజం కోసం ఉపయోగపడే వ్యక్తులు వారి విధి నిర్వహణలో కూడా గొప్పగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. స్నేహానికి అనిర్వచనీయమైన అర్థం వీరు ఇరువురి స్నేహం అని, నేను వ్యక్తిగతంగా మంచి మిత్రుని కోల్పోయాం సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఫౌండర్ సభ్యులుగా ఉంటూ సిద్దిపేటలో ఎంతోమంది రన్నర్స్ ను తయారు చేయడంలో వెంకటేష్, పరంధాములు పాత్ర అత్యంత కీలకమన్నారు. గతంలో నిర్వహించిన మొదటి ఎడిషన్ రెండో ఎడిషన్లు విజయవంతం కావడంలో వీరి పాత్ర చాలా కీలకము వారి ఆశయాల కనుగుణంగా సిద్దిపేటలో రన్నింగ్ కమ్యూనిటీని పెంచుతామని భౌతికంగా మా నుంచి దూరమయ్యారు తప్ప మా గుండెల్లో నుండి ఎప్పుడు దూరం కాలేదని అన్నారు వారి ఇరువురితో ఉన్న అనుబంధాలు మిగతా కొంతమంది స్నేహితులు వారి కుటుంబ సభ్యులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు బాపు రెడ్డి, రాజిరెడ్డి , హరికృష్ణ, రమేష్, అశోక్, నర్సింలు, రవి, నరసింహారెడ్డి, శ్రావణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, లింగారెడ్డి, వీరన్న, శ్రీనివాస్, వేణు, స్వామి , దేవేందర్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బహుమతి ప్రధానం చేసిన వోడితల ప్రణబ్ బాబు..

వీణవంక ప్రతినిధి,జూన్ 15( తెలంగాణ పత్రిక).వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ 18 జట్ల మధ్య జరుగగా ఫైనల్ మ్యాచ్ కొరపల్లి బేతిగల్ మధ్య జరగగా కొరపల్లి జట్టు విన్నర్ గా నిలిచింది రన్నారు గా బేతిగల్ జట్టు వచ్చింది.విన్నర్ కు 12000,రన్నారు కు 6000ప్రైజ్ మనీ మసాడి చొక్కా రావు అందించడం జరిగింది.బహుమతి లను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అందివ్వడం జరిగింది అనంతరం బేతిగల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి మంజూరు పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మసాడి చొక్కా రావు, గ్రామ అధ్యక్షులు మడ్డి అనిల్,డైరెక్టర్లు



కామిడి శ్రీపతి రెడ్డి, దీక్షిత్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, చొప్పరి రాజయ్య, రాకేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.